


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 124 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 22 డిసెంబర్ 2024 | వెల : 4/-


# రాష్ట్రంలో నో బెనిఫిట్ షో!

## పోలీసులు వద్దన్నా హీరో వచ్చారు : సీఎం రేవంత్ రెడ్డి





- 'ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటానికి మేం ఒప్పుకోం
- మేం అధికారంలో ఉన్నంతకాలం అలాంటి ఆటలు సాగవు'
- సంధ్య థియేటర్ ఘటనపై అసెంబ్లీలో చర్చ
- స్వయంగా ప్రకటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ఘటనపై పోలీసుల విచారణ జరుగుతోందన్న సీఎం రేవంత్

*"నేరుగా థియేటర్‌కు వచ్చి సినిమా చూసి వెళ్లిపోతే ఈ ఘటన జరిగేదే లేదో నాకు తెలీదు. ఎక్స్‌రోడ్డు చౌరస్తా ముందే నుంచి రూఫ్‌టాఫ్ ద్వారా రోడ్ షో చేస్తూ థియేటర్‌కు వచ్చారు. ఆ సమయంలో చుట్టూ ఉన్న ఏడెనిమిది థియేటర్లలో ఉన్న అభిమానులు ఇక్కడికే వచ్చారు. హీరో కారు లోపలకు పంపించేందుకు గేటు తెరిచారు. హీరోను కలిసేందుకు వేలాదిగా ఒకేసారి థియేటర్‌వైపు వచ్చారు. ఆ సమయంలో జరిగిన ఘటనలో రేవతి చనిపోయారు. హీరోను చూడాలి.. కలవాలని అభిమానులు రావడంతో.. హీరో సిబ్బంది నెట్టివేయడంతో తోపులాట జరిగింది. ఈ ఘటనలో తల్లి చనిపోయింది.. కుమారుడు చికిత్స పొందుతున్నాడు. ఘటన జరిగిన వెంటనే తల్లి, కుమారుడిని రక్షించేందుకు పోలీసులు యత్నించారు.'*

### పుష్ప-2 సినిమాతో ఆఖరు...

అవన్నీ ఆపేస్తున్నాం: మంత్రి కోమటిరెడ్డి

కిమ్స్ ఆసుపత్రికి వెళ్లిన మంత్రి కోమటిరెడ్డి

చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ కు పరామర్శ

అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి

ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వబోమని వెల్లడి

## పంచాయతీ ఎన్నికల నిబంధనలు యధాతథం!

- ఇద్దరు పిల్లలకు మించి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధన తెలంగాణలో కొనసాగింపు
- ఈ నిబంధనను మార్చాలని వచ్చిన ప్రతిపాదనలను తిరస్కరించిన రాష్ట్ర మంత్రి మండలి
- తెలంగాణలో సంతానోత్పత్తి రేటు పై శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం, నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తాయనే కారణంతో ఈ ప్రతిపాదనను నిరాకరించినట్లు తెలుస్తోంది.

హైదరాబాద్

ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధన తెలంగాణలో కొనసాగనుంది. ఈ నిబంధనను మార్చాలని వచ్చిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రి మండలి తిరస్కరించింది. పాత నిబంధననే కొనసాగించాలని పంచాయతీ రాజ్ ను ఆదేశించింది. - మిగతా3లో






## మధ్యతరగతికి మళ్లీ జీఎస్టీ బాదుడు

- ఈ వస్తువులపై ట్యాక్స్ పెంపు!
- పలు వస్తువులపై జీఎస్టీ పెరగనుంది.
- మధ్య తరగతి ప్రజలకు మరింత భారం కానుంది
- ఈ జీఎస్టీ పెంపుతో వివిధ రకాల వస్తువులకు ధరలు

# రైతులే ఆదర్శం

- రైతు భరోసాపై సీఎం హామీ
- రైతు భరోసా.. రైతులను ఆదుకునేందుకే
- రైతు భరోసాను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించింది
- రైతుభరోసా అమలు విషయంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు



హైదరాబాద్

తెలంగాణలో రైతు భరోసా అమలుపై ఎన్నో అనుమానాలు ఉన్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక.. ఈ పథకాన్ని నిలిపేస్తారని ప్రచారం జరిగింది. తాజాగా దీనిపై బీఆర్ఎస్.. కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో సీఎం రేవంత్ కీలక ప్రకటన చేశారు .రైతు భరోసాను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిందని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతు భరోసా అంశంపై శాసనసభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ప్రధాన ప్రతిపక్షం సలహాలు తీసుకుని విధివిధానాలను ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నట్టు వెల్లడించారు. రైతు భరోసా.. రైతులను ఆదుకునేందుకేనని.. రైతుభరోసా అమలు విషయంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని తేల్చి చెప్పారు.రైతులను ఆదుకోవడంలో మా ప్రభుత్వం ముందుంటుంది. భూమినే నమ్ముకుని, భూమిని అమ్మగా భావించిన రైతులను ఆదుకోవాలనేదే మా ఆలోచన. రైతు బంధు ఉద్దేశం పెట్టుబడి సాయం. పెట్టుబడి సాయం ఎవరికి ఉండాలి? - మిగతా3లో

## 24న దేశవ్యాప్త కాంగ్రెస్ నిరసన

- అమిత్‌షా వ్యాఖ్యలపై కొనసాగిస్తున్న నిరసనలను మరింత తీవ్రతరం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది
- అమిత్‌షా వ్యాఖ్యలపై పార్టీ ఎంపీలు, సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులు డిసెంబర్ 22, 23 తేదీల్లో మీడియా సమావేశాలు ఏర్పాటు
- దేశంలోని అన్ని జిల్లాల్లోనూ 'బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్' నిర్వహించాలని కోరుతూ పార్టీ నేతలందరికీ ఒక సర్క్యులర్ జారీ



## మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం

- కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఈడీకి ఎల్జీ అనుమతి..!
- మనీలాండరింగ్ కేసులో కేజ్రీని విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతి ఇచ్చినట్టు సమాచారం.
- ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆయనను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.



# మధ్యతరగతికి మళ్లీ జీఎస్టీ బాదుడు

జీఎస్టీ కౌన్సిల్ 55వ సమావేశం జైసల్మేర్‌లో జరిగింది. ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకోవచ్చని భావిస్తున్నారు. ఈ సమావేశానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షత వహించారు. మీరు పాత కారును విక్రయించాలని ఆలోచిస్తున్నట్లయితే, మీకు ఇప్పుడు పెరుగుదల ఉంటుంది. వినియోగించిన వాహనాల విక్రయంపై ప్రభుత్వం జీఎస్టీ రేటును పెంచడంతో పాటు టిక్కెట్లు కొనుగోలు చేయడమే కాకుండా పాప్‌కార్న్ కొనుగోలుకు కూడా ఎక్కువ డబ్బు చెల్లించాల్సి ఉంటుంది.




**పాప్‌కార్న్ ఖరీదైనది:**

ఫోర్టిఫైడ్ రైస్‌పై పన్ను విధానాన్ని సరళీకృతం చేసి, దానిపై 5% జీఎస్టీ విధించాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది. అదే సమయంలో రెడీ-టు-ఈట్ పాప్‌కార్న్‌పై పన్ను రేట్ల గురించి పూర్తి వివరాలు విడుదలయ్యాయి. సాధారణ ఉప్పు, సుగంధ ద్రవ్యాలతో తయారుచేసిన పాప్‌కార్న్‌పై ప్యాకేజింగ్, లేబుల్ లేకుండా 5% జీఎస్టీ వసూలు చేయనున్నారు. అదే సమయంలో ప్యాకేజింగ్, లేబులింగ్ చేసేటప్పుడు రేటు 12% ఉంటుంది. చక్కెర వంటి పంచదార పాప్‌కార్న్‌ను "స్వీట్ డిష్" విభాగంలో ఉంచారు. 18% జీఎస్టీకి లోబడి ఉంటుంది.

**పాత వాహనాలపై జీఎస్టీ పెంపు:**

ఎలక్ట్రిక్ వాహనాలతో సహా పాత, ఉపయోగించిన వాహనాల విక్రయాలపై జీఎస్టీ రేటు 12% నుండి 18% కి పెరిగింది. అయితే బీమా విషయంలో నిర్ణయం తీసుకోవడం ప్రస్తుతానికి వాయిదా పడింది. ఈ విషయంపై %+శీవీ% సమావేశం అంగీకరించలేదు. తదుపరి పరిశీలన కోసం పంపించారు.

**148 పదార్థాలపై ప్రతిపాదిత మార్పులు:**

వివిధ వస్తువులపై పన్ను రేట్లను హేతుబద్ధీకరించాలని %+ావీ% సిఫార్సు చేసింది. హానికరమైన పానీయాలు, పొగాకు ఉత్పత్తులపై పన్ను రేటును 28% నుంచి 35%కి పెంచాలని ప్రతిపాదించింది. అదేవిధంగా దుస్తులపై ప్రతిపాదిత కొత్త రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి.

రూ. 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ

రూ.1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ.

రూ.10,0 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ

రూ.1,500 పైబడిన షూస్, రూ.25,000 పైబడిన వాచీలపై పన్ను రేటును 18% నుంచి 28%కి పెంచాలని సిఫార్సు చేసింది.

**జీఎస్టీని తగ్గించాలనే ప్రతిపాదన:**

నిత్యావసర వస్తువులపై పన్ను భారాన్ని తగ్గించాలని కూడా జిఓఎం సిఫార్సు చేసింది. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ (20 లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ)పై జీఎస్టీని 18% నుంచి 5%కి తగ్గించాలని ప్రతిపాదించారు. అదనంగా, రూ. 10,000 కంటే తక్కువ ఉన్న సైకిళ్లు, క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ రేట్లను 12% నుండి 5%కి తగ్గించాలని సిఫార్సు చేసింది.

# 24న దేశవ్యాప్త కాంగ్రెస్ నిరసన

**న్యూఢిల్లీ:** భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యల దుమారం ఇప్పట్లో తగ్గేలా కనిపించడం లేదు. అమిత్‌షా వ్యాఖ్యలపై కొనసాగిస్తున్న నిరసనలను మరింత తీవ్రతరం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఇందులో భాగంగా డిసెంబర్ 24న దేశవ్యాప్తంగా ఆ పార్టీ నిరసనలను చేపట్టనుంది. అమిత్‌షా వ్యాఖ్యలపై పార్టీ ఎంపీలు, సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులు డిసెంబర్ 22, 23 తేదీల్లో మీడియా సమావేశాలు ఏర్పాటు చేయనున్నారు. దేశంలోని అన్ని జిల్లాల్లోనూ 'బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్' నిర్వహించాలని కోరుతూ పార్టీ నేతలందరికీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) కెసీ వేణుగోపాల్ ఒక సర్క్యులర్ జారీ చేశారు. అంబేద్కర్ విగ్రహాలకు పుష్పమాలలు వేసి మార్చ్ ప్రారంభించాలని, జిల్లా మెజిస్ట్రేట్లకు మెమొరాండం సమర్పించేంత వరకూ మార్చ్ కొనసాగించాలని ఆయన సూచించారు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లలో ఆయా నియోజకవర్గాలకు చెందిన ఎంపీలు, సీడబ్ల్యూసీ సభ్యులు పాల్గొంటారు.



**పార్లమెంటులో రగడ**

ఈనెల 20వ తేదీతో పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో భాగంగా కేంద్ర మంత్రి అమిత్‌షా డిసెంబర్ 18న రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. అంబేద్కర్ పేరును పదేపదే ప్రస్తావించడం కాంగ్రెస్‌కు ఒక ఫ్యాషన్‌గా మారిందని షా విమర్శించారు. దేవుడి పేరు పదేపదే వల్లె వేస్తే స్వర్గమైనా దొరుకుతుందని అన్నారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, అంబేద్కర్‌ను అవమానించినందుకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలని, తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. పార్లమెంటు వెలుపల వినూత్న రీతిలో రోజువారీ నిరసనలకు దిగింది. ఈ క్రమంలోనే పార్లమెంటు ఆవరణలో ఎంపీల మధ్య బాహాబాహీ చోటుచేసుకుంది. బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముఖేష్ రాజ్‌పుత్‌లు గాయపడ్డారు. పార్లమెంటుకు వెళ్తుండగా తనను కూడా గెంటినట్టు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. ఇరువర్గాల వారు పార్లమెంటు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదులు నమోదు చేశారు.

# కువైట్ చేరుకున్న ప్రధాని మోదీకి






భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల అధికారిక పర్యటన కోసం శనివారం (డిసెంబర్ 21) కువైట్ చేరుకున్నారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ గల్ఫ్ దేశాల నేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. కువైట్ చేరుకున్న వెంటనే ప్రవాస భారతీయులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. అనంతరం కువైట్ సిటీలో మాజీ ఐఎఫ్ఎస్ అధికారి 101 ఏళ్ల మంగళ్ సేన్ హండాను కూడా ప్రధాని మోదీ కలిశారు.

ప్రధాని మోదీ కువైట్ రాకతో అక్కడ నివసిస్తున్న ప్రవాసాంధ్రుల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రధాని నరేంద్ర మోదీ రాక గర్వించదగిన క్షణం. ఇది భారతీయుల పెద్ద విజయం అంటూ ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేశారు. 43 ఏళ్ల తర్వాత భారత ప్రధాని కువైట్‌లో పర్యటించడం విశేషం. గతంలో ఇందిరా గాంధీ కువైట్‌లో పర్యటించారు. భారతదేశం- కువైట్ మధ్య సంబంధాలు స్నేహపూర్వకంగా ఉన్నాయి. రక్షణ, భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడం ఈ పర్యటనలో ప్రధానాంశంగా ఉంటుందని భారత అధికారులు తెలిపారు. ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం, రక్షణ సహకార ఒప్పందం కోసం కువైట్‌తో చర్చలు జరుగుతున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. కువైట్ పర్యటనలో ప్రధాని మోదీ, అబ్దుల్లా అల్ బరూన్, అబ్దుల్ లతీఫ్ అల్ నెసెఫ్‌లను కలిశారు. అబ్దుల్లా అల్ బరూన్ అరబిక్‌లో రామాయణం, మహాభారతాలను అనువదించారు. అబ్దుల్ లతీఫ్ అల్ నెసెఫ్ రామాయణం, మహాభారతం అరబిక్ వెర్షన్‌లను ప్రచురించారు. మన్ కీ బాత్‌లో కూడా వీరి ప్రయత్నాల గురించి ప్రధాని మోదీ ప్రశంసించారు.

**అరబిక్ భాషలో రామాయణం, మహాభారతం.. కువైట్‌లో బుక్స్ రిలీజ్**

భారతీయ ఇతిహాస గ్రంధాలు రామాయణం , మహాభారతం పుస్తకాలను అరబిష్ భాషలో తర్జుమా చేశారు. ఆ ట్రాన్స్‌లేట్ చేసిన పుస్తకాలను కువైట్‌లో ఇవాళ ప్రచురణకర్తలు ప్రదర్శించారు. ప్రధాని మోదీ కువైట్‌లో పర్యటిస్తున్న నేపథ్యంలో.. ఆ రెండు బుక్స్‌ను పబ్లిషర్స్ మీడియాకు ప్రజెంట్ చేశారు. రామాయణం, మహాభారత గ్రంధాలను అరబిక్ భాషలో రాసేందుకు రెండు ఏళ్లు పట్టినట్లు బుక్ పబ్లిషర్స్ పేర్కొన్నారు. రెండు పుస్తకాల నుంచి భారతీయ సంస్కృతిని అర్థం చేసుకున్నట్లు ట్రాన్స్‌లేటర్ తెలిపారు.



## మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం..



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ షాక్ తగిలింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీని విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతి ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసులో డిసెంబర్ 5న మాజీ సీఎంను విచారించేందుకు ఈడీ అనుమతి కోరగా.. అందుకు ఎల్జీ తాజాగా పర్మిషన్ ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఎల్జీ కార్యాలయం శనివారం ప్రకటన విడుదల చేసినట్లు సదరు వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆయనను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం మే 10 నుంచి జూన్ 1 వరకు ఆయనకు తాత్కాలిక బెయిల్ మంజూరైంది. జూన్ 2న ఆయన మళ్లీ జైలులో లొంగిపోగా, జూన్ 20న ట్రయల్ కోర్టులో బెయిల్ దక్కింది. బెయిల్‌ను ఈడీ సవాల్ చేయడంతో జూన్ 25న హైకోర్టు బెయిల్ ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. జూన్ 26న ఇదే కేసులో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసింది. జూలై 12న ఈడీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ సీబీఐ అప్పటికే అరెస్టు చేయడం వల్ల ఆయన జైలులోనే ఉండాల్సి వచ్చింది. ఇక సెప్టెంబర్ 13న సీబీఐ కేసులోనూ కేజ్రీకి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ దక్కడంతో ఆరునెలల పాటు జైలుజీవితం గడిపిన ఆయన చివరికి సెప్టెంబర్ 14వ తేదీన తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులోనే ఈడీ మరోసారి కేజ్రీవాల్‌ను విచారించేందుకు సిద్ధమవుతోంది.

## రష్యాలోని ఎత్తైన భవనాలపై డ్రోన్ దాడులు.. వరల్డ్ ట్రేడ్ సెంటర్ టవర్లపై దాడిని తలపించిన దృశ్యాలు



**మాస్కో:** రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ ప్రయోగించిన డ్రోన్లు రష్యాలోని ఎత్తైన భవనాలను ఢీకొట్టి పేలాయి. 2001లో న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ టవర్లను విమానాలు ఢీకొన్న సంఘటనను ఈ దాడి తలపించింది. ఈ వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. శనివారం ఉదయం రష్యాలోని కజాన్ నగరంపై డ్రోన్లతో ఉక్రెయిన్ దాడి చేసింది. రెండు ఎత్తైన భవనాలను రెండు డ్రోన్లు ఢీకొని పేలిపోయాయి. మంటలు చెలరేగడంతో నల్లటి పొగలు దట్టంగా వ్యాపించాయి. కాగా, ఎత్తైన ఆయా భవనాల్లోని నివాసితులను సురక్షితంగా ఖాళీ చేయించినట్లు రష్యా మీడియా తెలిపింది. అయితే ఉక్రెయిన్ డ్రోన్ల దాడిలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని పేర్కొంది. ఈ సంఘటన నేపథ్యంలో కజాన్ విమానాశ్రయంలో విమాన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు వెల్లడించింది. మరోవైపు 2001 సెప్టెంబర్ 11న అమెరికాలోని న్యూయార్క్‌లో వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లోని ట్విన్ టవర్లపై అల్‌ఖైదా ఉగ్రవాదులు దాడులు చేశారు. హైజాక్ చేసిన విమానాలతో ఎత్తైన టవర్ బిల్డింగ్‌లను ఢీకొట్టారు. దీంతో దట్టంగా మంటలు, పొగలు వ్యాపించాయి. అయితే డిసెంబర్ 21న రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడి 9/11 ఉగ్రదాడిని తలపించింది. ఈ వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## 3వ రోజుల డౌన్ ట్రెండ్



**ముంబై :** బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుందనే సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో నిత్యం మార్పులు జరుగుతూనే ఉంటాయి. ఈ క్రమంలో ఓసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి. గత కొన్ని రోజులుగా క్రితం భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు.. మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా గోల్డ్, సిల్వర్ ధర భారీగా తగ్గింది. ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.300లు తగ్గి రూ.70,390లకు చేరుకుంది. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 330లు తగ్గి రూ.76,790లకు చేరుకుంది. వెండి కిలో ధర నిన్నటితో పోల్చితే రూ. 1,000లు తగ్గి రూ.98,900లుగా ఉంది.

దేశంలోని ప్రధాన నగరాల్లో గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..

**బంగారం ధరలు..**

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.70,390లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.76,790లుగా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.70,390, 24 క్యారెట్ల ధర రూ.76,790లుగా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.70,540లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.76,940లుగా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.70,390లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.76,790లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల రేట్ రూ.70,390లుకాగా, 24 క్యారెట్లు రూ.76,790 లుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.70,390లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.76,790లుగా ఉంది. వెండి ధరలు.. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.97,900లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో రూ.97,900లుగా ఉంది.

ఢిల్లీలో వెండి కిలో ధర రూ.92,400లు కాగా, ముంబైలో రూ.90,400, బెంగళూరులో రూ.90,400, చెన్నైలో రూ.97,900 లుగా ఉంది.

# వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం,ముగింపు సమావేశం








**విశ్వవిద్యాలయం భవిష్యత్ ప్రణాళికలపై తమ సలహాలు,సూచనలు..**

**భవిష్యత్తులో విశ్వవిద్యాలయం అత్యున్నత స్థాయికి ఎదగాలి..**

**రాజేంద్రనగర్,డిసెంబర్21** వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాల్లో రెండవ రోజు మధ్యాహ్నం,సాయంత్రం పూర్వ విద్యార్థుల సమ్మేళనం,ముగింపు సమావేశాలు జరిగాయి. దీనిలో విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులు అయి ఉండి ఐఏఎస్,ఐపీఎస్,బ్యాంకర్లు, పారిశ్రామికవేత్తలు,ప్రజా ప్రతినిధులుగా బాధ్యతలు నిర్వహించిన,ప్రస్తుతం నిర్వహిస్తున్న అనేకమంది తమ అనుభవాలని పంచుకున్నారు. విశ్వవిద్యాలయం భవిష్యత్ ప్రణాళికలపై తమ సలహాలు, సూచనలు ఇచ్చారు.భవిష్యత్తులో విశ్వవిద్యాలయం అత్యున్నత స్థాయికి ఎదగాలని పూర్వ విద్యార్థి,ప్రస్తుత తెలంగాణ ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. తృణధాన్యాలు,పౌష్టికాహార భద్రత కలిగించే ఆహార ఉత్పత్తులపై ప్రధాన దృష్టి సారించాలన్నారు. నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కాలానుగుణంగా సిలబస్ లో మార్పులు తేవాలన్నారు.పశుసంవర్ధకం వంటి అనుబంధ రంగాల్లో అభివృద్ధి ఇంకా జరగాలని రాజయ్య సూచించారు.తాను ఈనాడు ఈ స్థాయిలో ఉండడానికి ఈ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి కావడంవల్లనే అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి తాను నిరంతరం సాయం అందిస్తానన్నారు.ఇక్రిశాట్,క్రిడా, ఐర్మ్ వంటి సంస్థలతో సమన్వయంతో పని చేస్తూ విశ్వవిద్యాలయం ముందుకెళ్లాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో సిబ్బంది భర్తీకి చర్యలు తీసుకోవాలని చిన్నారెడ్డి ఉపకులపతిని కోరారు. అదే విధంగా నూనె గింజలు,తృణధాన్యాలు,పప్పు ధాన్యాల ఉత్పత్తి,ఉత్పాదకతలు అధికం చేయడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని స్టార్ అప్ లని ప్రోత్సహించాలని,విద్యార్థుల్లో ఎంటర్ ప్రెన్యూర్ లక్షణాలు పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.రైతులతో శాస్త్రవేత్తలు నిరంతరం అందుబాటులో ఉంటే మంచి ఫలితాలు వస్తాయని ఆదిశగా చర్యలు తీసుకోవాలని జి.చిన్నారెడ్డి సూచించారు. అంతర్జాతీయ స్థాయి ర్యాంకుల సాధనకు కృషి చేయాలని ఐసిఏఆర్ డిడిజి ఆర్ సి అగర్వాల్ సూచించారు.అందుకు ఐసిఏఆర్ నుంచి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అధునాతన టెక్నాలజీలని ఉపయోగించుకోవాలని అగ్రిటెక్ యూనివర్సిటీగా రూపాంతరం చెందాలన్నారు. భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో వ్యవసాయ పట్టభద్రుల అవసరం ఉందని అందుకు విశ్వవిద్యాలయాలు సిద్ధం కావాలని,ఫ్యాకల్టీ నిరంతర శిక్షణ పొందాలని, పాఠశాల విద్యార్థి స్థాయి నుంచి వ్యవసాయ విద్య నేర్పడానికి చర్యలు తీసుకోవాలని ఆర్ సి అగర్వాల్ సూచించారు. ఈ ఉత్సవాలు విజయవంతం అయినందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి అల్దాస్ జానయ్య అందరికీ ధన్యవాదాలు తెలిపారు.60 ఏళ్ల అపూర్వ చరిత్రను స్మరించుకుంటూ భవిష్యత్తును నిర్మించుకోవడానికి ఈ ఉత్సవాలని నిర్వహించామన్నారు. విశ్వవిద్యాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ఏర్పాటుకు సిఎస్ఆర్ నిధుల కింద రూ.15 కోట్లు అందించేందుకు ఎస్బిఐ చైర్మన్,ఈ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి శ్రీనివాసులు శెట్టి ఆమోదం తెలిపారని జానయ్య ప్రకటించారు. అదేవిధంగా కళాశాల పూర్వ విద్యార్థి శాస్త్రవేత్త టివీకే సింగ్ కుటుంబం బంగారు పతకం ప్రకటించిందని జానయ్య తెలిపారు. విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులైన పలువురు ఐఏఎస్,ఐపీఎస్,ఐఆర్ఎస్,ఐఎఫ్ఎస్ అధికారులు, మాజీ జడ్జి,పారిశ్రామికవేత్తలు విశ్వవిద్యాలయంతో తమ అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. వ్యవసాయ విద్య పాఠ్యాంశాలలో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మార్పులు జరగాలని, పరిశోధనలు విస్తృతం చేయాలని ఆధునిక టెక్నాలజీలైన మిషన్ లెర్నింగ్,కృత్రిమ మేధా, రోబోటిక్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలో విస్తృతం చేయాలని వారు సూచించారు. తమ అనుభవాలను పంచుకున్న ప్రముఖులు మర్రి శశిధర్ రెడ్డి,వి.నాగిరెడ్డి మాజీ ఐఏఎస్,డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్,జస్టిస్ వామన్ రావు డాక్టర్,బి.రాజేందర్ ఐఏఎస్,రాజేశ్వరరావు ,(కరీంనగర్ డైరీ),హరీష్ రఘు,రాజశేఖర్ రెడ్డి,శీలం (24 మంత్ర),మక్సూద్ హుస్సేన్,తారా సత్యవతి,వై. నాగిరెడ్డి ఐపీఎస్,డాక్టర్ టీ వీ కే సింగ్,టి. రవీంద్రనాథ్,నార్ల రవి శర్మ,డాక్టర్ చింతల గోవిందరాజులు (నాబార్డ్ మాజీ చైర్మన్),మదన్ మోహన్ రావు (ఎల్లారెడ్డి శాసనసభ్యులు), సిహెచ్ శ్రీనివాసరావు (నార్మ్ డైరెక్టర్),డాక్టర్ రాజేష్ కుమార్ (ఎస్బిఐ సిజిఎం),డాక్టర్ వి. ప్రవీణ్ రావు (మాజీ విసి) తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రారంభంలో పనిచేసిన పలువురు సీనియర్ ఉద్యోగులను ఈ సందర్భంగా సత్కరించారు.

# రైతులే ఆదర్శం..

-మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వం పదేళ్లలో రూ.72,817 కోట్లు రైతు బంధు రూపంలో ఖర్చు చేసింది. సాగులో లేని భూములకు, గుట్టలు, లే-అవుట్లకు, నేషనల్ హైవేస్‌కు కూడా రైతు బంధు ఇచ్చారు. రూ.72,817 కోట్లలో దాదాపు రూ.22వేల కోట్లు అనర్హులకు ఆయాచిత లబ్ది చేకూర్చారు' అని సీఎం వివరించారు.



### రాళ్లకు.. గుట్టలకు ఇద్దామా..

'ఇప్పుడు కూడా రాళ్లకు, గుట్టలకు, రహదారులకు మనం రైతు భరోసా ఇద్దామా? గతంలో గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ రహదారి కూడా రైతు బంధు ఇచ్చారు. ఆమన్ గల్ ప్రాంతంలో శ్రీశైలం రోడ్లకు కూడా ఇచ్చారు. క్రషర్ యూనిట్లకు, మైనింగ్ భూములకు కూడా రైతు బంధు ఇచ్చారు. వాళ్ల అనుయాయులు కొందరు నకిలీ పట్టాల ద్వారా కూడా రైతు బంధు పొందారు. హైదరాబాద్ చుట్టుపక్కల 50కి.మీ పరిధిలో 70 నుంచి 80 శాతం వ్యవసాయం చేయడం లేదు. కానీ గతంలో హైదరాబాద్ చుట్టుపక్కల 3 కోట్ల ఎకరాలకు డబ్బులు ఇచ్చుకుంటూ వెళ్లారు' అని రేవంత్ రెడ్డి వివరించారు.'రైతు బంధు రూపంలో వేలాది కోట్ల కొల్లగొట్టారు. 80 వేల పుస్తకాలు చదివిన మేధస్సుతో రైతు భరోసాపై ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సూచనలు ఇస్తారని మేం భావించాం. చివరి పేద వాడికి కూడా ప్రభుత్వ పథకాల ఫలాలు అందజేయాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం. వాళ్లు ఇచ్చారు కాబట్టి మమ్మల్ని అందరికీ ఇవ్వాలంటున్నారు. వాళ్ళను ఆదర్శంగా తీసుకోమంటున్నారు. వాళ్ళను ఆదర్శంగా తీసుకుంటే వాళ్లలాగే మేం ఇక్కడ ఉండం' అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

### రైతులే ఆదర్శం..

'మాకు రైతులు ఆదర్శం.. రైతు సంక్షేమమే మాకు ముఖ్యం. సభలోకి వస్తే సమాజం ముందు తల దించుకోవాల్సి వస్తుందనే ఆలోచనతో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రాలేదేమో. రాళ్లు రప్పలు, గుట్టలు, రియల్ లే అవుట్లకు, నేషనల్ హైవేలకు రైతు భరోసా ఇద్దామా? ప్రతిపక్షంగా ఒక స్పష్టమైన సూచన ఇవ్వండి. మీ సూచనలు సహేతుకమైతే మేం వినడానికి సిద్ధంగా ఉన్నాం' అని రేవంత్ స్పష్టం చేశారు.'2019లో నేను పార్లమెంటులో రైతు ఆత్మహత్యలపై అడిగిన ప్రశ్నకు సభలో సమాధానం ఇచ్చారు. 2014, 2015, 2016 కు సంబంధించి రైతు ఆత్మహత్యలపై సభలో సమాధానం ఇచ్చారు. ఏపీలో 2014లో 160, 2015లో 516, 2016లో 239 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. మహారాష్ట్రలో దేశంలోనే అత్యధికంగా 2014లో 2568, 2015లో 3030, 2016లో 2550 రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వాళ్ల ఏలుబడిలో తెలంగాణ రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉంది. తెలంగాణలో 2014లో 898, 2015లో 1358, 2016లో 632 రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

### సిగ్గుచేటు..

'మనకంటే అత్యధిక జనాభా ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇన్ని ఆత్మహత్యలు జరగలేదు. ధనిక రాష్ట్రం, మిగులు రాష్ట్రంలో ఇన్ని ఆత్మహత్యలు జరగడం సిగ్గుచేటు. వాళ్లు తల దించుకుని రైతులకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి.. గొప్పలు చెప్పుకుంటున్నారు. రైతులకు వాస్తవాలు తెలుసు కాబట్టే వాళ్లకు కర్రు కాల్చి వాత పెట్టారు. ఏడాదిలో మేం ఏం చేశామని ఇన్నిసార్లు అడుగుతున్నారు.. పదేళ్లలో మీ హయాంలో ఏం జరిగిందో వెనక్కి తిరిగి చూసుకోండి. ఐదేళ్లలో లక్ష రూపాయల రుణమాఫీకి వాళ్లు ఖర్చు చేసింది రూ.16,143 కోట్లు. అది కేవలం మిత్తికే సరిపోయింది. రెండోసారి అధికారంలోకి వచ్చాక వీళ్లు చేసిన రుణమాఫీ రూ.11, 909 కోట్ల 31 లక్షలు మాత్రమే' అని ముఖ్యమంత్రి వివరించారు.'మీరు చేసిన రుణమాఫీ కేవలం రూ.3384 కోట్లు మాత్రమే... ఇదీ మీ చరిత్ర. పదేళ్లలో వారు చేసిన రుణమాఫీ రూ.27వేల కోట్లు. 27 రోజుల్లో దేశంలో ఎక్కడా లేని విదంగా మొదటి ఏడాదిలోనే 25,35,963 రైతులకు రూ.20,616 కోట్లు రుణమాఫీ చేసి మా ప్రభుత్వం రైతుల రుణం తీర్చుకుంది. ఇది మా గొప్పతనంగా మేం అనుకోవ డంలేదు. ఇది మా బాధ్యతగా భావిస్తున్నాం. మాట తప్పని, మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ. సోనియా దగ్గరికి వెళ్లి బొక్కబోర్ల పడిన సంగతి మరిచిపోయారు. కృతజ్ఞత లేని మనుషులు వాళ్లు' అని రేవంత్ రెడ్డి విమర్శించారు.

## పుష్ప-2 సినిమాతో ఆఖరు...




సంధ్య థియేటర్ తొక్కిసలాటలో తీవ్ర గాయాలతో ఆసుపత్రిపాలైన బాలుడు శ్రీతేజ్ ను తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సాయంత్రం పరామర్శించారు. అనంతరం ఆయన ఆసుపత్రి వెలుపల మీడియాతో మాట్లాడారు. పుష్ప-2 ప్రీమియర్ షో చూసేందుకు రేవతి అనే మహిళ తన భర్త, కుమారుడితో శ్రీతేజ్ థియేటర్ వద్దకు వచ్చారని, అదే సమయంలో అల్లు అర్జున్ రావడంతో ఆయనను చూసేందుకు జనం ఎగబడ్డారని కోమటిరెడ్డి వెల్లడించారు. ఈ తొక్కిసలాటలో రేవతి, అమె కుమారుడు కిందపడిపోయారని... రేవతి మృతి చెందగా, శ్రీతేజ్ బాగా దెబ్బలు తగిలాయని వివరించారు. ఇంత జరిగినా హీరో గానీ, నిర్మాత గానీ ఏమీ పట్టించుకోకుండా వెళ్లి థియేటర్ బాల్కనీలో కూర్చుని సినిమా చూశారని కోమటిరెడ్డి ఆరోపించారు. థియేటర్ బయట పరిస్థితి ఏమీ బాగా లేదు సార్... మీరు వెళ్లిపోండి అని ఏసీపీ చెప్పినా వినిపించుకోకపోవడంతో, డీసీపీ వెళ్లి గట్టిగా మందలింపు ధోరణితో చెప్పాల్సి వచ్చిందని అన్నారు. అయినప్పటికీ, సినిమా అయిపోయే దాకా చూసి, మళ్లీ వాహనం రూఫ్ టాప్ నుంచి చెయ్యి ఊపుకుంటూ వెళ్లారని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. "అక్కడ రేవతి, ఆమె బిడ్డ పరిస్థితి గురించి సినిమా వాళ్లు ఎవరూ పట్టించుకోలేదు. సినిమా చూడ్డానికి వచ్చిన వాళ్లు స్పందించడంతో, ఆమెను, ఆమె కొడుకును ఆసుపత్రికి తరలించారు. రేవతి చనిపోయింది. ఆమె కొడుకు చికిత్స పొందుతున్నాడు. ఇవాళ ఆ బిడ్డను చూసేందుకు ఆసుపత్రికి వచ్చాను. డాక్టర్లతోనూ, ఆసుపత్రి యాజమాన్యంతోనూ మాట్లాడాను. వెంటిలేటర్ తీసేసి, గొంతు వద్ద రంధ్రం చేసి శ్వాస అందిస్తున్నారు. పైపుల ద్వారా ఆహారం అందిస్తున్నారు... అబ్బాయి చాలా బలహీనంగా ఉన్నాడు. మృతి చెందిన రేవతికి ఆత్మశాంతి కలగాలని, ఆమె కుమారుడు త్వరగా కోలుకోవాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను. ఆ రోజున పోలీసుల అనుమతి లేకుండానే చిత్రబృందం థియేటర్ వద్దకు వచ్చింది. హీరో కాన్వాయ్ తో పాటు అనేకమంది బౌన్సర్లు థియేటర్ వద్దకు వచ్చారు. ప్రేక్షకులను బౌన్సర్లు నెట్టివేశారు. ఇక మీదట సినిమాల ప్రీమియర్ షోలకు అనుమతిచ్చే విషయంపై సమీక్ష చేపడతాం. ఎంత బడ్జెట్ పెట్టి సినిమా తీసినా, టికెట్ల రేట్లు పెంచుకోవడంపై ఆచితూచి నిర్ణయం తీసుకుంటాం. దేశ స్వాతంత్ర్యానికి సంబంధించిందా? లేక, తెలంగాణ ఉద్యమానికి సంబంధించిందా? లేకపోతే, డ్రగ్స్ మీద, ఇతర సమస్యల మీద ప్రజలకు సందేశం ఇచ్చే సినిమానా? అనే విషయాలు ఆలోచించి, అది కూడా నామమాత్రంగానే టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతిస్తాం. బెనిఫిట్ షోలకు అనుమతించే ప్రశ్నే లేదు. ఇలాంటివన్నీ పుష్ప-2తోనే ఆపేస్తున్నాం. పుష్ప-2 చిత్రం బాగుంటే అందరూ చూడండి... నేను కూడా చూశాను. ఇకపై దేవుళ్ల సినిమాలు, చరిత్రకు సంబంధించిన సినిమాలు, రాజుల సినిమాలు, తెలంగాణ ఉద్యమ సినిమాలు తప్ప ఇతర తెలుగు సినిమాలు చూడదలచుకోలేదు. ఎందుకంటే... మూడున్నర గంటలు ఉండే సినిమా చూసే బదులు చాలా పనులు చేసుకోవచ్చు. ఆ సినిమా చూసిన తర్వాత మన యువకులు కూడా చెడిపోతారు" అని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

## పంచాయతీ ఎన్నికల నిబంధనలు యధాతథం!

-మొదటిపేజీ తరువాయి

దీంతో శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లులో దీనికి సవరణ చేయలేదు. ఇతర అంశాలతో పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టగా.. సభ ఆమోదం తెలిపింది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి రాష్ట్రంలో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు పురపాలక, పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని చట్టం చేశారు. ప్రస్తుతం కుటుంబ నియంత్రణ పై అవగాహన పెరిగినందు కు పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

దీనికి కొందరు మంత్రులు హామీ ఇచ్చారు. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ. చట్టసవరణ ప్రతిపాదనల్లో ఈ అంశాన్ని చేర్చి మంత్రిమండలి ఆమోదానికి పెట్టింది. దీనికి మంత్రిమండలి అనుమతించలేదు. తెలంగాణలో సంతానోత్పత్తి రేటు పై శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం, నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తాయనే కారణంతో ఈ ప్రతిపాదనను నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ ఒక్కటి మినహా మిగిలిన అన్ని ప్రతిపాదనలను మంత్రిమండలి ఆమోదించింది. దీనికి అనుగుణంగా చట్టసవరణ బిల్లును రూపొందించి పంచాయతీరాజ్ శాఖ బిల్లును ప్రవేశపెట్టింది. మొన్నటి వరకు ఆశావహులుగా ఉన్న వ్యక్తులకు ఈ ప్రకటనతో నిరాశే మిగిలినట్లయింది. గ్రామీణ స్థాయిలో పోటీ చేసే వారికి కనీస విద్యా అర్హతలైనా పాటిస్తే చట్టాల అమలు పై అవగాహన ఉండేదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు ఆశావహులుగా ఉన్న వ్యక్తుల్లో నిరాశే మిగిలింది. స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు కనీస విద్యార్హత ప్రకటిస్తే చట్టాల పట్ల విధుల పట్ల కనీస అవగాహన ఉంటుందని కొందరి అభిప్రాయం.

## రాష్ట్రంలో 95 శాతం చిన్న.. సన్నకారు రైతులే: కేటీఆర్



**హైదరాబాద్:** రైతుబంధుపై అబద్ధాలు ప్రచారం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రైతు పచ్చబడితే కొందరికి కళ్లు ఎర్రబడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాత బాగుపడితే కొందరు ఓర్వలేకపోయారని మండిపడ్డారు. వందల ఎకరాలున్న రైతులకు, పెద్ద రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చామని దుష్ప్రచారం చేశారన్నారు. అసెంబ్లీలో రైతుభరోసాపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ బుడుగు, బలహీన వర్గాల రాష్ట్రం. నూటికి 95 శాతం మంది చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో 91.33 శాతం మంది లబ్ధిదారులు 5 ఎకరాలు అంతకంటే తక్కువ ఉన్నవారే ఉన్నారు. 7.28 శాతం మంది 5 నుంచి 10 ఎకరాల మధ్య ఉన్నవారు ఉన్నారని, పదెకరాల పైన ఉన్నవారు కేవలం 1.39 శాతమని, 25 ఎకరాలున్నవారు 0.9 శాతం అని చెప్పారు. రూ.72 వేల కోట్ల రైతుబంధులో పెద్ద రైతులకు ఇచ్చింది 1.39 శాతం మాత్రమేనని వెల్లడించారు. 80 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉన్నారు. అందులో బీసీలు 54 శాతం, ఎస్సీలు 13 శాతం, ఎస్టీలు 13 శాతం ఉన్నారు. 70 శాతం రైతుబంధు పైసలు ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల ఖాతాల్లో పడ్డాయన్నారు. 4.5 లక్షల ఎకరాల ఆర్వోఎఫ్ఆర్ భూములను గిరిజనులకు ఇచ్చామని, ఆ భూముల్లో ఒక్క పంట మాత్రమే పండుతుందని, వారికిచ్చే పంటసాయంలో కోత పెట్టొద్దని సూచించారు. మట్టిని నమ్ముకున్న రైతుకు ఎంత చేసినా, ఎంతిచ్చినా తక్కువనన్నారు. కానీ అన్నదాత విషయంలో కోతలు పెడుదామనుకుంటున్నారని చెప్పారు. రైతుకు చేసే సాయాన్ని దానధర్మంగా చూసే ప్రయత్నం చేస్తున్నారు. రైతు భరోసాను భారంగా చూడొద్దన్నారు. బాధ్యతగా చూడాలన్నారు. రాష్ట్రంలో 47 శాతం మందికి వ్యవసాయం ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తున్నదని, పరోక్షంగా కలుపుకుంటే 65 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నారు. పరిశ్రమలకేమో పెద్దపెద్ద ప్రోత్సాహకాలు ఇస్తున్నామని, రైతుల విషయానికి వచ్చేసరికి కటింగులు పెట్టేందుకు చూడటం మంచిదికాదన్నారు.

# సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం






**మణికొండ మున్సిపాలిటీలో పలు ప్రాంతాల్లో పాడైన రోడ్లు..**
**కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే సమస్య..**
**మండిపడ్డ బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు**
**సీతారాం దూళిపాల**



**గండిపేట్,డిసెంబర్21** మణికొండ మున్సిపాలిటీలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం దూళిపాల మండిపడ్డారు. సమస్యల పరిష్కారంలో అధికారులకు చిత్తశుద్ధి లేదని ఎద్దేవా చేశారు.శనివారం మున్సిపాలిటీ పరిధిలోని పైప్ లైన్ రోడ్ లో గల పెట్రోల్ పంపు నుంచి అంజలి గార్డెన్ వీధుల గుండా ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ప్రజలు రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని వారి దృష్టికి తీసుకువచ్చారు.ఈ మేరకు స్థానికంగా ప్రజలు ప్రధాన సమస్యగా రోడ్డు సమస్యను చూపుతున్నారని అన్నారు. మున్సిపల్ నిధుల నుంచి అభివృద్ధి పనులు చేసేందుకు శ్రీకారం చుట్టినా కాంట్రాక్టర్ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దీంతో రోడ్డు పూర్తిగా పాడైపోయిందని స్థానికులు తెలుపుతున్నారన్నారు. రోడ్డు పాడు కావడానికి కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, సదరు కాంట్రాక్టర్ ను కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్,సీనియర్ నాయకులు అందే లక్ష్మణరావు, రాఘవేందర్,సంగం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, మల్యాద్రి నాయుడు,ఏర్పుల శ్రీకాంత్, కిరణ్, దిలీప్, శ్రీధర్, భానుచందర్,ప్రవీణ్,షేక్ అరిఫ్, సుమ,రేఖ,రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన క్రేన్ డ్రైవర్..

**తీవ్ర గాయాలకు గురైన యువతి**
**పారిపోయేందుకు యత్నించడంతో పట్టుకున్న స్థానికులు,వాహనదారులు**




**రాజేంద్రనగర్,డిసెంబర్21** ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని నిర్లక్ష్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ క్రేన్ వాహనాన్ని నడుపుతూ ఢీకొట్టాడు. దీంతో స్కూటీ పై నుండి కింద పడ్డ యువతి తీవ్ర గాయాలకు గురైంది. ప్రమాదం జరిగిన వెంటనే క్రేన్ డ్రైవర్ వాహనాన్ని అదే వేగంతో పారిపోయేందుకు ప్రయత్నించాడు. దీంతో స్థానికులు,వాహనదారులు పట్టుకొని రాజేంద్రనగర్ పోలీసులకు అప్పగించారు.ఈ సంఘటన శనివారం రాత్రి ఆరున్నర గంటల ప్రాంతంలో రాజేంద్ర నగర్ సర్కిల్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఉన్న ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది.టిడిపి చౌరస్తా నుండి రాజేంద్రనగర్ వెళ్లేందుకు యువతీ స్కూటీపై వెళ్తుంది.క్రేన్ వాహనంతో రాజేంద్రనగర్ వైపు వెళ్తున్న డ్రైవర్ వేగంగా వస్తూ సెల్ఫోన్లో మాట్లాడుతూ... యువతి వాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టాడు.ఈ సంఘటనలో యువతీ తీవ్ర గాయాలకు గురైంది.స్థానికులు యువతని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ వాహనంతో పారిపోయేందుకు ప్రయత్నించగా స్థానికులు,వాహనదారులు పట్టుకొని రాజేంద్రనగర్ పోలీసులకు అప్పగించారు.ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండే ప్రాంతాలు..



**రాజేంద్రనగర్,డిసెంబర్ 21** గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో ఆదివారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. ఆదివారం ఉదయం 10 నుండి 2 వరకు త్రిశాల విద్యుత్ ఫీడర్,గగన్ పహాడ్,జై భవాని,గోల్డ్ డ్రాప్,ఆర్ఇసి,శాతం రాయి గ్రామం, పారిశ్రామి కవాడ,మీనా కెమికల్,మీనాక్షి, పిలికాన్ రబ్బరు,మెట్రోమాల్ విద్యుత్ ఫీడర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగ దారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం బీజేపీయే

**రేవంత్ పాలనకు ప్రజాదరణ లేదని తేటతెల్లం..**
**మోదీ హయాంలోనే అభివృద్ధి..**
**సభ్యత్వ నమోదును వేగంగా పూర్తి చేయాలి..**
**సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి విశేష స్పందన**
**బీజేపీ నాయకులు ప్రేమ్ రాజ్,వై.శ్రీధర్**



**రాజేంద్రనగర్,డిసెంబర్21** రాష్ట్రంలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం భారతీయ జనతా పార్టీయేనని రాజేంద్రనగర్ డివిజన్ సభ్యత్వ ఇంచార్జ్ డాక్టర్ ప్రేమ్ రాజ్,రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ లు అన్నారు.ప్రజలు భారతీయ జనతా పార్టీని విశ్వసిస్తున్నారని అన్నారు.భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ సమావేశాన్ని బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఉప్పర్ పల్లి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర మాజీ కార్యదర్శి, రాజేంద్రనగర్ డివిజన్ సభ్యత్వ ఇంచార్జ్ డాక్టర్ ప్రేమ్ రాజ్,రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాబోయే వారం రోజుల్లో పార్టీ క్రియాశీలక సభ్యత్వం,డివిజన్ లోని బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని చెప్పారు.ప్రజల నుంచి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వస్తుందని వివరించారు.సభ్యత్వాల నమోదుకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని అన్నారు.సభ్యత్వ నమోదులో నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరువలో ఉన్నామన్నారు.రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావటం ఖాయమన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలుచేయడం లేదని విమర్శించారు.బిజెపి సభ్యత్వ నమోదును మరింత రెడ్డింపుతో చేయాలని, ప్రతి బస్తీలో బూత్ స్థాయి కార్యకర్తలు కష్టపడి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని హిత బోధ చేశారు.భారతీయ జనతా పార్టీ తరపున నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బొక్క బాల్ రెడ్డి,మొంద్ర కొమురయ్య,గోనె శ్రీకాంత్ రెడ్డి,శత్రజ్ఞ,పవన్ కుమార్,కరుణాకర్ గౌడ్,సాగర్, మహేష్,ప్రకాష్ నాయక్,సరితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమరశీల పోరాటం

కేంద్రంలో మూడవసారి ఏర్పడిన మోడీ ప్రభుత్వం గతంలో కన్నా మరింత దూకుడుగా ప్రజా వ్యతిరేక, వినాశకర విధానాలను అవలంబిస్తున్నది. విద్యుత్ రంగంపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడి ఇందుకు ప్రబల తార్కాణం. నేను ఈ వ్యాసం రాయడానికి ఉపక్రమించిన నాటికి చండీగఢ్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో డిస్కంలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు మొదలయ్యాయి. దాదాపు అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్లు నెలకొల్పడం ద్వారా పెరటి దోవన ప్రైవేటీకరించే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. పవర్ గ్రిడ్ సబ్‌స్టేషన్లను గంపగుత్తగా ఔట్‌సోర్స్ చెయ్యమని ఆదేశాలు జారీ అయ్యాయి. పునరుత్పత్తి ఇంధన సరఫరా కాంట్రాక్టులు చేజిక్కించుకుని, అధిక ధరలకు విద్యుత్ అమ్మజూపుతున్న అదానీపై లంచాలు ఇచ్చి మరీ ఈ కాంట్రాక్టులు దక్కించుకున్నాడన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయన్నది తెలిసిందే. అయినప్పటికీ స్మార్ట్‌మీటర్ల అమలు సహా అన్ని కాంట్రాక్టులూ అదానీకే కట్టబెట్టారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించడానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యుత్ రంగ కార్మికులు వీరోచితమైన పోరాటం చేస్తున్నారు. చండీగఢ్ విద్యుత్ కార్మికులు, ఉత్తరప్రదేశ్ విద్యుత్ రంగ కార్మికులు ఈ పోరాటంలో అగ్రభాగాన ఉన్నారు. 'ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా' ఈ పోరాటాలను బలపరుస్తున్నది. దేశవ్యాప్త సంఘీభావ ప్రదర్శనలకు పిలుపు నిచ్చింది. చండీగఢ్ విద్యుత్ రంగం 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో వరుసగా 365, 225, 261 కోట్ల రూపాయల లాభాలు సంపాదించిన ప్రభుత్వ రంగ సంస్థగా గుర్తింపు పొందింది. విద్యుత్ లైన్ సరఫరా నష్టాలు జాతీయ స్థాయిలో 15 శాతంపై మాటే కానీ చండీగఢ్ విద్యుత్ రంగం ఈ నష్టాన్ని 10 శాతం లోపుగా ఉండేలా సాధించింది. ప్రభుత్వ రంగంలో ఉన్న విద్యుత్ సంస్థని కార్పొరేషన్ స్థాయికి కుదించేందుకు చేసిన ప్రయత్నాలను కార్మికవర్గం కొన్ని దశాబ్దాలుగా నిలువరించింది. 2003 విద్యుత్ చట్టానికి బలవంతంగా మార్పులు చెయ్యడానికి ప్రయత్నించినపుడు కూడా చండీగఢ్ విద్యుత్ రంగ కార్మికులు సమరశీలంగా పోరాడారు. ఆ వారసత్వాన్నే నేటికీ కొనసాగిస్తున్నారు. భాక్రా-బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డు నుంచి దీర్ఘకాలం పాటు తక్కువ ధరకు జలవిద్యుత్‌ను కేటాయించడం, అలాగే కేంద్ర ఆధీనంలో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నుంచి చండీగఢ్ వాటాగా కేటాయించే విద్యుత్‌ల మూలంగా ఈ కేంద్ర పాలిత ప్రాంతంలో యూనిట్ విద్యుత్ ధర రూ.4.50 పైసలుగా ఉన్నది. దేశం మొత్తంగా చూస్తే ఇదే అత్యంత కనిష్ట ధర. అన్ని విధాలా అత్యుత్తమ సామర్థ్యం కలిగిన చండీగఢ్ విద్యుత్ సంస్థను కారు చౌకగా రూ.174.63 కోట్లకు వేలం పాట పెట్టారు. సంస్థ భూములను, ఆస్తులను నెలకు ఒక్క రూపాయి అద్దెగా చెల్లించి వాడుకోవడానికి అనుమతి ఇస్తున్నారు. స్థిరాస్తుల రిజిష్టరులో నమోదయి లేవన్న కుంటిసాకుతో ఇతర ఆస్తుల విలువను ఒక్క రూపాయిగా లెక్కకట్టారు. అందుకే కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ (కాగ్) ద్వారా సంస్థ స్థిర, చరాస్తుల విలువను మదింపు చెయ్యాలని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ అండ్ ఇంజనీర్స్ సంఘాలు సంయుక్తంగా డిమాండ్ చేస్తున్నాయి. అలాగే టెండర్ ధరను నిర్ణయించడానికి ప్రాతిపదికగా తీసుకున్న ఆర్థిక సమాచారం మొత్తాన్ని మదింపు చెయ్యాలని కోరాయి. కానీ కేంద్రపాలిత ప్రాంత అధికార యంత్రాంగం ఈ డిమాండ్లను పరిశీలించకుండా హడావుడిగా ఎమినెంట్ ఎలక్ట్రిసిటీ లిమిటెడ్ (ఇ.ఇ.డి.యల్) అనే ప్రైవేటు కంపెనీకి ఆసక్తి వ్యక్తీకరణ పత్రాలు (లెటర్ ఆఫ్ ఇంటెంట్-ఎల్.ఒ.ఐ) జారీ చేసింది. విచిత్రం ఏమిటంటే ఈ కంపెనీకి విద్యుత్ పంపిణీలో గతానుభవమే లేదు. ఈ విషయమై జోక్యం చేసుకోవాలని కేంద్ర విద్యుత్ సంస్థకు, కేంద్ర విద్యుత్ నియంత్రణా కమిషన్‌కు ఎన్ని విజ్ఞప్తులు చేసినా పెడచెవిన పెట్టాయి.

## గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్





**కొల్చారం,డిసెంబర్21(సూర్యరేఖ)** రాష్ట్ర గవర్నర్ జీష్ణు దేవ్ వర్మ కొల్చారం మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో విద్యార్థులతో మాట్లాడనున్నారు.గవర్నర్ పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. గవర్నర్ పర్యటన దృశ్య విద్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. విద్యాలయంలో వంట గది, భోజన శాల, గ్రంథాలయం, డయస్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ గఫర్ మియా,ఎంపీడీవో కృష్ణవేణి, వివిధశాఖల అదికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చుకపై సాంకేతికాస్త్రం'..





**ఊరు విడిచిన ఊర పిచ్చుకలు..**
**పల్లెల్లో వినిపించని కిచకిచలు..**
**కనుమరుగవుతున్న చిరు పక్షులు..**
**అందమైన గిజిగాళ్లదీ అదే దుస్థితి..**
**సాంకేతిక పరిజ్ఞానం,ఆధునిక పోకడలతో**
**అంతరిస్తున్న పక్షిజాతులు..ఊర పిచ్చుకలు.. ఒకప్పుడు పల్లెలో కిచకిచమంటూ సందడి చేసిన ఈ చిరు పక్షులు ఇప్పుడు ఊర్లను విడిచి పోతున్నాయి..**

**ప్రతీ రైతు ఇంట్లో కాపురం ఉన్న ఈ పిచ్చుకలు నేటి తరం పిల్లలకు తెలియకపోవచ్చు..పిచ్చుకలు ఎక్కువగా ఉన్నాయంటే ఆ ఇల్లు పాడి పంటలతో తులతూగుతుందని భావించేవారు. పల్లెలు సైతం ఆధునిక పోకడలతో పట్టణాలతో పోటీ పడుతూ కాంక్రీట్ జంగిళ్లుగా మారుతుండటంతో పిచ్చుకలకు నిలువ నీడ లేక దారి తప్పుతున్నాయి.**

**రామాయంపేట,డిసెంబర్ 21(సూర్యరేఖ)** శతాబ్దాల పాటు మనుషుల మధ్య తిరుగాడిన పిచ్చుకలు నేడు అంతరించిపోతున్న పక్షిజాతుల జాబితాలో రేరిపోయాయి. పల్లెలు,పట్టణాలు అనే తేడా లేకుండా వెలుస్తున్న కాంక్రీట్ కట్టడాల కారణంగా పిచ్చుకల ఆవాసాలు చేదిరి పోతున్నాయి..ఇప్పుడు చూర్లకు వరి కంకులు కట్టేవారు లేరు.ఇండ్ల ముందు గింజలు చల్లేవారు లేరు. ఎక్కడ ఎండుగులు,ధాన్యం,ఆరబోతులు,లేవు, కళ్ళం నుంచి నేరుగా ధాన్యం బిల్లులకే తప్ప ధాన్యం ఇండ్లకు రావడం లేదు. దీంతో జనా వాసల్లోనీ పిచ్చుకలు ఆహారకృత ఎదుర్కొంటున్నాయి. ఒకప్పుడు పల్లెల్లో గుడిసెలు మహా అయితే పెంకుటిల్లు ఉండేవి వాటి చుట్టూ పెద్ద సంఖ్యలో చెట్లు సరే సరి ప్రతి గ్రామం అడవిలో భాగంగా ఉన్నట్టుగా అంతా సహజంగా ఉండేదంటే అతిశయోక్తి కాదు పిచ్చుకలు..ముఖ్యంగా ఊర పిచ్చుకలు ఇంటి చూరులు చేద బావులలోని దిగుడు మెట్లలో గూళ్లు కట్టుకొని రైతు కుటుంబాలు సూర్యులకు వరి జొన్న కంకులు కడితే వాటిని పొడిచి పొడిచి తినేవి,అప్పట్లో ఏ ధాన్యం వచ్చిన ఇండ్ల ముందు రోజుల తరబడి ఆరబోసి ఉండేవారు. ఆ కాలమంతా పిచ్చుకలకు పండుగే,తెల్లారి నుంచి మొదలు పొద్దు గూట్లో పడే వరకు ఇంట్లో బయట పిచ్చుకల సందడే కాలక్రమేనా పల్లెలు పట్టణాలకు సకల్లుగా మారాయి. పెంకుటిళ్ల స్నానంలో దాబాలు వెలుస్తున్నాయి..ఇండ్ల నడుమ చెట్లు పెంచేవారు లేకుండా పోయారు.చేదబావుల స్థానంలో బోర్లు వేస్తున్నారు.హార్వేస్టర్ల పుణ్యమా అని కోతం త్వరాత సూర్చెన్న ధాన్యం అరబోతలు లేకుండా పోయాయి. ధాన్యమైన మిల్లుకేపోతుంది.ఫలితంగా జనావాసాల్లో గుళ్ళు కట్టుకోలేక,ఆహారం వెతుక్కోలేక, పిచ్చుకలు క్రమంగా అంతరిస్తున్నాయి.

**పొలాల్లోనూ ఇదే పరిస్థితి...**

జనవాసాలను ఆనుకొని పొలాలు చేను చిలకల్లో లెక్కలేవన్ని పిచ్చుక జాతులు ఉండేవి వాటిలో గిజిగాళ్లు ప్రత్యేకమైనవి ఇవి ప్రధానంగా తుమ్మ చెట్లకు పొడవాటి గుండ్లు కట్టుకొని నివసిస్తాయి. ప్రస్తుతం వీటి జాడలేదు స్థానికంగా రకరకాల పేర్లలో పిలుచుకునే అనేక పిచ్చుకలు కనిపించకుండా పోతున్నాయి.పంటల్లో విచ్చలవిడి రసాయనాలు పురుగుల మందుల వినియోగం ఫలితంగా పచ్చి కందులు ధాన్యం పురుగులు విపరీతమైన వాటిని తింటున్న పిచ్చుకలు కాలాగర్భంలో కలిసిపోతున్నాయి.ఒకప్పుడు చేను గట్ల వెంట పెద్ద సంఖ్యలో వృక్షాలు ఉండేవి అడవులు సరేసరి ఇప్పుడు వృక్షాలు లేవు..


**రేడియేషన్ కాలుష్యం ప్రభావంతో..**

ధాన్యపు గింజలను ఆహారంగా తీసుకునే పిచ్చుకలు జీవవైవిధ్యంలో పర్యావరణ పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తాయి. ఆధునీకత యాంద్రీకరణ పేరిట మానవాళి సాగిస్తున్న పర్యావరణ విధ్వంసం తద్వారా తలెత్తుతున్న కాలుష్యాన్ని తట్టుకోలేక చిన్నారి పిచ్చుకలు ప్రాణాలు కోల్పోతున్నాయి విచ్చలవిడిగా వెలుస్తున్న సెల్ టవర్ల నుంచి వెలువడుతున్న రేడియేషన్ కారణంగా పక్షుల్లో సంతనోత్పత్తి తగ్గిపోతుంది.పతంగులు ఎగర వేసేందుకు ఉపయోగించే చైనా మాంజ పిచ్చుకల పాలిట మరణ శాసనంలా మారుతుంది. 2012లో హైదరాబాద్ కేంద్రంగా జరిగిన ప్రపంచ జీవ వైవిధ్య సదస్సులు ప్రపంచవ్యాప్తంగా సుమారు 26 రకాల పిచ్చుకలు ఉన్నట్లు పక్షి ప్రేమికులు పర్యావరణ వేత్తలు నివేదిక సమర్పించారు.వీటిలో 90 శాతం జాతులు అంతరించే ప్రమాదం ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

**పిచ్చుకలది విభిన్న జీవితం..**

పిచ్చుకలు శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతి రూపాలు సదా జంటగా ఉంటాయి.ఎప్పటికీ జత వీడవు,తమ స్థాయికి మించి కష్టపడి గూడు నిర్మిస్తాయి గిదిగాడి గూళ్ళైతే అద్భుత ఇంజనీరింగ్ పరిజ్ఞానానికి మచ్చుతునక తుమ్మ వాటి చెట్లకు ఒక్కో పోచను అల్లుతూ గూడును నిర్మించే తీరు అనన్య సామాన్యం ఆడపిచుక గుడ్లు పెడితే ఆహార సేకరణ బాధ్యతగా మూగపిచకే చూసుకుంటుంది. 11 నుంచి 14 రోజుల కొద్దిగా గుడ్ల లోంచి పిల్లలు బయటకు వస్తాయి. ఈ సందర్భంగా తల్లులు పిల్లలకు ఆహారాన్ని తినేటట్టే తీరు మాతృత్వానికి ప్రతికగా నిలుస్తోంది.

# తాండూర్ గ్రామంలో..విజయవంతమైన మెగా వైద్య ఆరోగ్య శిబిరం





**ఉచితంగా మందుల పంపిణీ..**

**రామాయంపేట,డిసెంబర్ 21(సూర్యరేఖ)** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,రామాయంపేట లయన్స్ క్లబ్ ఆఫ్ (స్నేహబంధు),లైన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలోని తాండూరు గ్రామంలో మెగా వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. తాండూరు గ్రామానికి చెందిన అడ్వకేట్ భూమా రవికుమార్ గౌడ్,హెల్త్ క్యాంపు చైర్ పర్సన్ పులిసే దామోదర్ రావును కలిసి తమ గ్రామంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.కాగా గ్రామంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు.వైద్య పరీక్షలు చేసుకున్న వారికి ఉచితంగా మేడ్చల్ మెడిసిటీ హాస్పిటల్ యాజమాన్యం మందులను పంపిణీ చేసింది.ఆపరేషన్లు అవసరం ఉన్న వారిని సోమవారం ప్రత్యేక వాహనంలో ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచితంగా చేస్తామని దామోదర్ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ చైర్మన్ లయన్ డాక్టర్ యేలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... రెడ్ క్రాస్ సొసైటీ సేవలగురించి వివరించారు.మారుముల గ్రామాల్లో రక్తదాన శిబిరాలు,మెగా వైద్య శిబిరాలు,మెగా వైద్య ఆరోగ్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో కార్యదర్శి లయన్ టి.శుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జి.శ్రీనివాస్ శర్మ,మే నేజిమెంట్ కమిటీ సభ్యులు వి.సతీష్ రావు, నాగిరెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, కార్యదర్శి ది.టి.కిష్టయ్య, మాజీ ఎంపిపి వెంకన్న, నాయకులు సంజీవులు.మోహనరావు, హమ్మద్, చింటు, మాదస్ నందు, సంగయ్యా. దుర్గం, సాయిలు, యువనాయకుడు సన్నీ, నాగయ్య, సత్యనారాయణ, మదు తో పాటు వైద్య శిబిరంలో పాల్గొని సేవలందించారు.

## బాచుపల్లి వన్ పెగ్ బార్ లో అశ్లీల నృత్యాలు.. పోలీసుల దాడులు..

**కూకట్‌పల్లి,డిసెంబర్ 21(సూర్యరేఖ)** బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వన్ పెగ్ బార్ లో అశ్లీల నృత్యాలు అర్ధరాత్రి దాటిన తర్వాత జరుగుతున్నాయని సమాచారం మేరకు బాచుపల్లి పోలీసులు వన్ పెగ్ బార్ పై మెరుపు దాడులు నిర్వహించారు.అనుమతులు లేకుండా పబ్ గా మ్యూజిక్ డాన్స్ అశ్లీల నృత్యాలు నిర్వహించడంపై పోలీసులు మండిపడ్డారు.స్థానికుల సమాచారంతో పోలీసులు తనిఖీలు నిర్వహించి సౌండ్ సిస్టంతో పాటు ముగ్గురు నిర్వాహకులను పలువురు డాన్సర్లను అదుపులోకి తీసుకున్నారు.బాచుపల్లి పరిధిలో ఉన్న ఏ బార్ లోనైనా ఇలాంటి సంఘటనలు జరుగుతే తమ దృష్టికి తీసుకురావాలని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్ స్పెక్టర్ ఉపేందర్ రావు విలేకరులకు తెలిపారు.



## ఆత్మరక్షణకు కరాటే ఎంతో ప్రాధాన్యం..

రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్.





**రామయంపేట,డిసెంబర్21 (సూర్యరేఖ)**ఆత్మరక్షణ,ఆరోగ్యానికి కరాటే ఎంతో ఉపయోగ పడుతుందని రామయంపేట సిఐ వెంకటరాజా గౌడ్ అన్నారు. శనివారం రామాయంపేట జూనియర్ కళాశాల మైదానంలో కరాటే మాస్టర్ రామకృష్ణ తోపాటు కరాటే నేర్చుకుంటున్న విద్యార్థులతో ఆయన మాట్లాడారు..నేటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని ఆయన సూచించారు. కేవలం ఆత్మరక్షణ కాకుండా ఆరోగ్యానికి కరాటే ఎంతో ఉపయోగపడు తుందని అన్నారు. దీనివల్ల ఆత్మస్థైర్యం కూడా మెరుగుపడుతుందని విద్యార్థి దశ నుండి ఈ విద్య నేర్చుకుంటే మరింత చురుకుగా కావడంతోపాటు ఉన్నత స్థానంలో ఉండడానికి దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై బాలరాజు, పోలీస్ సిబ్బంది,మాస్టర్ రామకృష్ణ, స్టూడెంట్స్ మహేష్ బ్రౌన్ బెల్ట్,వర్షిత గ్రీన్ బెల్ట్,గ్రాండ్ మాస్టర్ కె.రాజయ్య,మాస్టర్ శ్యాం కుమార్, దుర్గాప్రసాద్,ఓకే నావా గజో రియో, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో పి.టి.ఉషను కలిసిన సగర సంగం తెలంగాణ యూత్ ప్రెసిడెంట్ సురేష్ సగర,నవీన సగర దంపతులు...



**రామయంపేట,డిసెంబర్ 21(సూర్యరేఖ)** రాజ్యసభ సభ్యురాలు పరుగుల రాణి పి.టి.ఉషను సగర సంఘం యూత్ ప్రెసిడెంట్ సురేష్ సగర,నవీన సగర దంపతులు ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ. అర్హులైన,ఉత్సాహం ఉన్న క్రీడాకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.చాలామంది విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందున్నారని అటువంటి వారిని ప్రోత్సహించి క్రీడా పోటీల్లో పాల్గొనే విధంగా చూడాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.

## ముఖ్యమంత్రిని ఏకవచనంతో మాట్లాడిన కేటీఆర్ అలా మాట్లాడొద్దని హితవు పలికిన స్పీకర్...



**హైదరాబాద్ డిసెంబర్ 21(సూర్యరేఖ)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గౌరవం ఇవ్వాలని ప్రతిపక్ష నేత కేటీఆర్ కు స్పీకర్ సూచించారు.ప్రజా నాయకుడైన ముఖ్యమంత్రిని ఏకవచనంతో మాట్లాడవద్దని ఆయన పేర్కొన్నారు.గౌరవం అనేది ఇచ్చిపుచ్చుకోవాలని తమకు గౌరవం ఇస్తే తాము కూడా గౌరవంగా మాట్లాడుతామని కేటీఆర్ జవాబు ఇచ్చారు.మా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే మేము కూడా అదే తరాలో స్పందిస్తామని ఆయన అన్నారు.నేనేం రేవంత్ రెడ్డిని తిట్టలేదు కదా పేరు పెట్టి పిలిచాను కదా అని ఆయన వ్యంగ్యంగా సమాధానం ఇచ్చారు.దీనిపై స్పీకర్ మాట్లాడే తీరు మార్చుకోవాలని సభ గౌరవం మర్యాదలు కాపాడాలని కేటీఆర్ కు స్పీకర్ గడ్డం ప్రసాద్ హితవు పలికారు.అంతకుముందు కేటీఆర్ మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న 12 వేల రూపాయల సహాయం ఏమైందని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.ఆటో డ్రైవర్లతో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసగించారని సిద్దిపేటలో అప్పుల బాధతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ఆయన సభా దృష్టికి తీసుకువచ్చారు.ఇదేనా రేవంత్ నువ్వు తీసుకొచ్చిన మార్పు అని ఏక వచనంతో సంబోధించారు.పైసలతో దగదగా మెరిసిన చేతుల్లోకి పురుగుల మందుల డబ్బాలు తీసుకువచ్చావని ఇదే నా మార్పు అని ఆనందమయ జీవితాల్లోకి ఆత్మహత్య ఆలోచన చేర్చావని రేవంత్ రెడ్డిని ఏకవచనంతో కేటీఆర్ మాట్లాడారు.

# ఘనంగా ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ఆహారోత్సవ కార్యక్రమం





**నిజాంపేట,డిసెంబర్21(సూర్యరేఖ)**మండలవ్యాప్తంగా శనివారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ అహారోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంతో పాటు రాంపూర్ లో తెలంగాణ ఆహార ఉత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ యాదగిరి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని కృతనిశ్చయంతో ఉందన్నారు. అలాగే పౌష్టిక ఆహారం యొక్క విశిష్టత తల్లిదండ్రులకు విద్యార్థులకు తెలిపేందుకు పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాల వంటకాలను తయారు చేయించుకొని తీసుకొచ్చారన్నారు. బయట తినే చిరుతిళ్లు పిల్లలు హానికరమని విద్యార్థులు తెచ్చిన వంటకాలను అందరికీ వడ్డించారు.ఆహార పదార్థాలు వాటి యొక్క సూక్ష్మ పోషకాలు ఉండడం వల్ల ఎంతో మేలు చేశాయని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటుచేసి విద్యార్థులకు ఇంటి వద్ద చదువుకునేలా విద్యార్థుల తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు.ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరుణ,పద్మా రెడ్డి, మాజీ మండల కో-ఆప్షన్ గౌస్, ఉపాధ్యాయులు రాజేందర్,శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్, ప్రమీల, బాలలక్ష్మి, శ్రీలత, అర్జున్, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి, షాదుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం..





**నిజాంపేట,డిసెంబర్ 21(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో శని వారం జాతీయ గణిత దినోత్సవం సందర్భం గా గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాసా రామానుజ న్ చిత్రపటానికి మండల ఎంఈఓ యాదగిరి, ఆర్ఐ ప్రీతి, ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానమాల,ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసినటువంటి సైన్స్ డే పరికరాల ప్రదర్శనను తిలకించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు లు మహేందర్, అలీ, రమేష్, రవీందర్ రెడ్డి,దేవయ్య, శ్రీనివాస్ చారి, వెంకట్ స్వామి, వందన, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..

**టీజీసిఏబి వైస్ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య**



**ఇబ్రహింపట్నం,డిసెంబర్21(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య అన్నారు. తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ ఉదయామకారుల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డ్ అధ్యక్షణ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఉద్యమ కారులకు వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య హాజరై మద్దతు పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల పట్ల సానుకూలంగా ఉన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలో భాగంగా నిజమైన ఉద్యమ కారులకు 200 గజాల స్థలము తప్పకుండా ఇస్తారని తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కొత్తకురుమ శివకుమార్, రమేష్, ఉద్యమ కారులు, ఉద్యమ కళాకారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో మహాగణపతి హెూమం




**నిజాంపేట,డిసెంబర్21(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో శనివారం అయ్యప్ప మాలధారణ స్వాములు 41రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అయ్యప్ప సేవా సమితి స్వాముల ఆధ్వర్యంలో మహా గణపతి హెూమ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అయ్యప్ప స్వాములు మాలలు ధరించి 41 రోజులు పూర్తి చేసుకొని గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి ఆధ్వర్యంలో మహా గణపతి హెూమం చేపట్టామని ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారన్నారు.ఆదివారం అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఇరుముడి కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఇరుముడి అనంతరం అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి ఇరుముడి శోభాయాత్ర విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గురుస్వామి రెడ్డిశెట్టి రవీందర్,యాద గౌడ్, రంజిత్ గౌడ్,వీరమల్లు బాలయ్య,నవీన్ రెడ్డి, నాయిని వెంకటేశం,రమణ పంతులు, ధనంజయ,బజార్ నవీన్ గౌడ్,ఏసు గౌడ్,ప్రణయ్ గౌడ్,ప్రదీప్ రెడ్డి,నంద్యాల బాల్రెడ్డి,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,రఘుగౌడ్,అయ్యప్ప స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాత వార్షికోత్సవ వేడుకలు






**రామయంపేట,డిసెంబర్21(సూర్యరేఖ)** రామాయంపేట మండలం కాట్రియాల తండాలో శనివారం శ్రీ సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాత దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.శ్రీ జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ దేవాలయం నాల్గవ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో నవగ్రహ పూజ,గణపతి హెూమం నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాత విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. గిరిజన సంప్రదాయంలో మహిళలు నృత్యం చేస్తూ భక్తి గీతాలు ఆలపిస్తూ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

## గవర్నర్,సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్ల పరిశీలన.. జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ నగేష్





**మెదక్,డిసెంబర్ 21(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లా పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ లు బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. కొల్చారం గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,ఏడుపాయాల, సుప్రసిద్ధ మెదక్ చర్చ్ లను, గవర్నర్,సీఎంల పర్యటన రూట్ మ్యాప్ ను పరిశీలించారు.పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. గవర్నర్,సీఎం రాక మొదలుకుని హైదరాబాద్ బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్,మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి,మెదక్ పట్టణ సిఐ నాగరాజు, ఎస్ఐ అమర్,కొల్చారం ఎస్ఐ గౌస్, పాపన్నపేట్ ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,ఇతర శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు అమల్లో జాప్యం జరుగుతుంది..

**ఈ పాపాత్ముల వల్లే..సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,డిసెంబర్ 21(సూర్యరేఖ)**హైదరాబాద్ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ చేసిన అప్పులపై నిప్పులు చెరిగారు.ఆరు గ్యారెంటీల అమలులో జాప్యం జరుగుతుంది..ఆ పాపం బీఆర్ఎస్ పార్టీ దేనని ఆయన మండిపడ్డారు.ఈ పాపాల భైరవులు రాష్ట్రాన్ని అమ్మేశారని కోకాపేట ఔటర్ రింగ్ రోడ్ హైదరాబాదులో పలు విలువైన భూములు హైటెక్ సిటీ ఇలా అన్ని అమ్మేశారని, ఆఖరికి వైన్ షాపులు కూడా వదలలేదని ఆయన అన్నారు.వీరు చేసిన అప్పులకు నెలకు రూ.6500 కోట్ల వడ్డీ కడుతున్నామని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గత సర్కార్ 11.5 శాతం వడ్డీకి అప్పులు తెచ్చి తెలంగాణ సర్కారుపై భారం మోపిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. వీళ్లను ఉరి తీసిన తప్పులేదని అనేక బ్యాంకులు రెండు నుంచి నాలుగు శాతానికి అప్పులు ఇస్తుంటే వీళ్ళు 11.5 శాతానికి అప్పు తెచ్చారని రూ.వేలాది కోట్లు వడ్డీలు కడుతున్నామన్నారు.ఇతర దేశాల్లో ఇంత ఆర్థిక నేరానికి పాల్పడి ఉంటే ఉరితీసి ఉండేవారని దుబాయ్ లాంటి దేశాల్లో బజార్లో రాళ్లతో కొట్టి చంపి ఉండేవారని ఆయన మండిపడ్డారు.

## హెూంగార్డుల సమస్యలపై ఎల్బీ స్టేడియం వద్ద టవర్ ఎక్కిన హెూంగార్డ్..



**హైదరాబాద్,డిసెంబర్ 21(సూర్యరేఖ)** ఎల్బీ స్టేడియం వద్ద మాజీ హెూంగార్డ్ వీరాంజనేయులు సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని నానా బీభోత్సవం సృష్టించాడు. ఉమ్మడి రాష్ట్రంలో 250 మంది తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారనే కారణంతో అప్పటి ప్రభుత్వం హెూంగార్డులపై కక్షగట్టి విధుల నుంచి తొలగించిందని ఆయన ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తమని తిరిగి విధుల్లోకి తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి మరిచారని,ఏడాది గడిచిన మా సమస్యలు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మా సమస్యను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి నుంచి సరైన హామీ వస్తే దిగుతానని ఆయన అన్నారు.ఈ పరిస్థితిని సమీక్షించిన పోలీసులు నచ్చజెప్పి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని వీరాంజనేయులుకు సర్ది చెప్పి సెల్ టవర్ నుండి ఆయనను దించి వేశారు.అనంతరం వీరాంజనేయులు ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## అల్లు అర్జున్ కి కాళ్లు చేతులు పోయాయా..

**సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,డిసెంబర్ 21(సూర్యరేఖ)** అల్లు అర్జున్ హీరోకి ఏమైనా కాళ్లు చేతులు పోయాయా అంతమంది సినీ సెలబ్రిటీలు ఆయనను పరామర్శించే అవసరం ఏమొచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు.ఓ బాలుడు నెల రోజులుగా ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతుంటే ఈ సెలబ్రిటీలు ఎవరైనా పరామర్శించారా ఒక పూట జైలుకు వెళ్లి వచ్చిన హీరోని మాత్రం కాళ్లు చేతులు పోయినట్టు,కిడ్నీలు ఫెయిల్ అయినట్లు వింతమనిషిని చూడడానికి వెళ్లినట్లు వెళ్లారు. అతనికి ఏమైనా కన్ను పోయిందా చేయి బోయిందా.? ఏమైందని అంత హడావిడి చేశారు.ఆసుపత్రిలో తన తల్లిని పోగొట్టుకొని ప్రాణాలతో పోరాటం చేస్తున్న ఆ బాలుడిని ఎవరైనా పరామర్శించారా అని ఆయన ప్రశ్నించారు.తప్పు చేసిన వారికి శిక్ష పడాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.

## లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరగద్దు..

**అక్కన్నపేటలో ఇందిరమ్మ ఇంటి సర్వే పరిశీలించిన జడ్పీ సీఈవో**



**రామాయంపేట,డిసెంబర్ 21(సూర్యరేఖ )** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఏలాంటి అవకతవకలు జరగకుండా పగడ్బందీగా సర్వే చేయాలని జడ్పీ సీఈవో అధికారులకు సూచించారు.శనివారం రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటి సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సర్వే పూర్తయిన తర్వాత అర్హులను గుర్తించి ఆన్లైన్ చేసేటప్పుడు పకడ్బందీగా ఉండాలని సూచించారు.ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా సర్వే చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఆయన వెంట అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకి,వ్యవసాయ శాస్త్రవేత్తలు,విద్యార్థులకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది









**రైతాంగంలో అధిక శాతం మంది పేదరికంలోనే ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి..**

**"విద్యార్థులు..విద్యావేత్తలు..పరిశ్రమల ప్రతినిధులు మధ్య చర్చ గోష్టి"..**

**రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 21** రైతులకి,వ్యవసాయ శాస్త్రవేత్తలు విద్యార్థులకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి అభిప్రాయ పడ్డారు.అందరికీ అన్నం పెట్టేది రైతులు, వ్యవసాయ రంగమేనని అటువంటి విద్యని,వృత్తిని ఎన్నుకున్న వారిని అందరూ అభినందించాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ ఉత్సవంలో భాగంగా రెండో రోజైన శనివారం ఉదయం "విద్యార్థులు. విద్యావేత్తలు. పరిశ్రమల ప్రతినిధులు మధ్య చర్చ గోష్టి" కార్యక్రమం రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది.దీనికి ఆకునూరు మురళి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి వ్యవసాయ విద్యార్థి వృత్తిలో భాగంగా మూడు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రైతాంగంలో ధనిక,మధ్యతరహా,సన్న, చిన్న కారు రైతులు ఉంటారని వారందరికీ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రైతాంగంలో అధిక శాతం మంది పేదరికంలోనే ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.అదే సమయంలో వ్యవసాయంలో ఏ ఆవిష్కరణ ప్రవేశపెట్టినా దానివల్ల ఉత్పత్తి, ఉత్పాదకతల పెరుగుదల ఉండాలని,అది సుస్థిరతకి అవకాశం కల్పించాలన్నారు.ఇతర దేశాల వ్యవసాయానికి మన దేశ వ్యవసాయానికి చాలా అంతరాలు ఉన్నాయని మన పరిస్థితులకు తగ్గట్లుగా విధానాలు ఉండాలని ఆకునూరి మురళి సూచించారు.ఈ చర్చా గోష్టిలో లో గెస్ట్ ఆఫ్ హానర్ గా కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ డి. రాజిరెడ్డి ప్రసంగించారు.వాతావరణ మార్పుల్ని, వర్షాపాత అంతరాలని తట్టుకొని వ్యవసాయం చేయడం అనేది ప్రదానాంశమని ఆయనన్నారు. తెలంగాణలో వరి,పత్తి సాగు అధికంగా ఉందన్నారు. ఉద్యాన పంటలు, కూరగాయలు,పౌల్ట్రీ, పశుసంవర్ధనం లవైపు వైవిధ్యీకరణ జరగాలని అందుకు సంబంధించిన ప్రణాళికపై తమ విశ్వవిద్యాలయం కృషి చేస్తుందన్నారు.అదేవిధంగా వ్యవసాయ యాంత్రీకరణ, మార్కెటింగ్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.గత కొన్నాళ్లుగా ఎరువులు,పురుగు మందుల వినియోగం అధికమవడం దురదృష్టకరమని దీన్ని కట్టడి చేయాల్సిన అవసరముందని ఆయనన్నారు. వ్యవసాయ విద్యార్థుల నుంచి కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు వచ్చేలా శాస్త్రవేత్తలు, అధ్యాపకులు ప్రోత్సహించాలని రాజిరెడ్డి సూచించారు.ఈ సదస్సులో "మారుతున్న వాతావరణానికి అనుగుణంగా వ్యవసాయ ఆహార వ్యవస్థల పరిణామం" అన్న అంశంపై ఆసియా డెవలప్ మెంట్ బ్యాంక్ ప్రిన్సిపుల్ క్లైమేట్ చేంజ్ స్పెషలిస్ట్ అంచా శ్రీనివాసన్ కీలకోపన్యాసం చేశారు. రానున్న రోజుల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయం అత్యుత్తమ ర్యాంక్ ని సాధించాలని ఆయన అభిలషించారు.వాతావరణ మార్పుల ప్రభావాన్ని తట్టుకొనేందుకు స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రణాళికలు అమలు చేయాలన్నారు. కొత్త సవాళ్ళని ఎదుర్కొనేందుకు అవసరం అయిన వ్యూహాల్ని రూపొందించడంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం వంటి సంస్థలది కీలకపాత్ర అన్నారు.సాగు పద్ధతుల్లో భూమి ఆరోగ్యం, పర్యావరణం,మానవ ఆరోగ్యం వంటి అనేక కోణాల్ని చూడాలన్నారు.వాతావరణ మార్పుల ప్రభావం భారతదేశంపై కూడా అధికంగా ఉండబోతుందన్నారు. వ్యవసాయంలో శ్రమ తగ్గింపు పద్ధతులు, డిజిటల్, డ్రోన్, అధునాతన టెక్నాలజీలు, యాంత్రికరణలకి పెద్దపీట వేయాలని ఆయన సూచించారు. అప్పుడే యువతని వ్యవసాయం వైపు పెద్ద ఎత్తున ఆకర్షించగలుగుతామని తద్వారా ఆహార భద్రతను సాధించగలమని అంచా శ్రీనివాసన్ అభిప్రాయపడ్డారు.ఈ వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థి అయిన కాన్సాస్ యూనివర్సిటీ,యుఎస్ ఏ డైరెక్టర్ పీవీ వరప్రసాద్ "ఆహార,పౌష్టికాహార, వాతావరణ, భూసార భద్రతలని సాధించడానికి నవ కల్పనలు" అన్న అంశంపై వజ్రోత్సవ ఉత్సవ ప్రసంగం చేశారు.కొన్నాళ్లుగా ఈ రెండు విశ్వవిద్యాలయాలు అనేక అంశాల్లో కలిసి పనిచేస్తున్నాయన్నారు. వాతావరణాన్ని పరిరక్షిస్తూ ఆహార, పౌష్టికాహార భద్రతలు సాధించడం ప్రధాన అంశమని ఆయనన్నారు. అదేవిధంగా అందరి ఆహార అవసరాలు తీర్చడానికి ఉత్పత్తి, ఉత్పాకదలు పెంచాలన్నారు.డిజిటల్ వ్యవసాయ పద్ధతుల్ని ప్రోత్సహించాలన్నారు.తృణధాన్యాలు సాగు అధికం చేయాలన్నారు.పరిశోధనలు,పరిజ్ఞానాన్ని రైతులకి విస్తృతంగా అందుబాటులోకి తీసుకెళ్లాలని వరప్రసాద్ సూచించారు.ఈ సందర్భంగా ఆదిలాబాద్, అశ్వరావుపేట,రాజేంద్రనగర్ లో బీఎస్సీ చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులు ఆరు నవ కల్పనల ప్రజెంటేషన్ ఇచ్చి అందరి మన్ననలు అందుకున్నారు.ఈ కార్యక్రమానికి అగ్రి అబ్ సీఈఓ విజయ్ అనుసంధాన కర్తగా వ్యవహరించారు.ఈ సదస్సుకి చైర్పర్సన్ గా విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి డాక్టర్ ఎస్.రఘువర్ధన్ రెడ్డి వ్యవహరించారు. నవకల్పనలు, స్టార్ట్ అప్ ల వైపు విద్యార్థులని ప్రోత్సహించాలని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక పరిస్థితులకు తగ్గట్లుగా సరసమైన ధరలలో సామాన్య రైతులు ఉపయోగించేలా టెక్నాలజీలు ఉండాలని ఆయన అన్నారు. విశ్వవిద్యాలయం,పరిశ్రమల మధ్య అనుసంధానం నిరంతరము ఉండాలని రఘువర్ధన్ రెడ్డి సూచించారు.

# అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు సిగ్గుచేటు

**ఇబ్రహీంపట్నంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం..**

**వెంటనే అమిత్ షా ను కేంద్ర మంత్రి తొలగించాలని డిమాండ్..**

**యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి**



**ఇబ్రహింపట్నం,డిసెంబర్21(సూర్యరేఖ)** పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మంత్రివర్గం నుంచి తొలగించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు పిలుపుమేరకు ఇబ్రహీంపట్నం కేంద్రంలో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో హెూంశాఖ మంత్రి పదవి అనుభవిస్తూ మనువాద ధోరణితో అమిత్ మాట్లాడటం దుర్మార్గమని మండిపడ్డారు.వెంటనే కేంద్ర ప్రభుత్వం హెూం శాఖ మంత్రిగా ఆయనను తొలగించాలని డిమాండ్ చేశారు.అమిత్ షా వెంటనే దేశ ప్రజలందరికీ క్షమాపణలు చెప్పాలని కోరారు.భారత రాజ్యాంగం ద్వారా ప్రభుత్వంలో పదవులు అనుభవిస్తూ మనువాద సిద్ధాంతాలతో దేశ ప్రజలను కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఆయనకు హెూంశాఖ మంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాళ్లబాల శివుడుగౌడ్,రాష్ట్ర కార్యదర్శి పాలడుగు నాగార్జున, జిల్లా ఉపాధ్యక్షులు చిగురింత దయాసాగర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ యాదవ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గౌరిగే హరికిషన్,ప్రధాన కార్యదర్శిలు బొడిగే సాయి కృష్ణ గౌడ్,చేతల్ల సతీష్,సాయి ప్రణీత్,మున్సిపాలిటీ అధ్యక్షులు మహమ్మద్ అబ్రహర్,యాచారం మండల అధ్యక్షులు పాశం జయప్రకాష్,మంచాల మండలం ఉపాధ్యక్షులు సింగారం సుమన్,అచ్చన ప్రకాష్,సుధీర్ కుమార్, బురాన్,ప్రకాష్,ఎన్ ఎస్ యుఐ నాయకులు అయాన్, కళ్యాణ్,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షాపై కఠిన చర్యలు తీసుకోవాలి..

## మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్



**ఇబ్రహింపట్నం,డిసెంబర్21(సూర్యరేఖ)** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో చేసిన వ్యాఖ్యలను మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశంలోని కోట్ల మంది దళితులు,అణగారిన వర్గాల ప్రజల ప్రతీక ఆరాధ్య దైవమైనట్టి అంబేద్కర్ పేరును ప్రస్తావించడాన్ని గౌరవంగా భావిస్తారని..కేంద్ర హెూంశాఖ మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.అంతే కాకుండా ఆయన వ్యాఖ్యలు భాజాపా అంబేద్కర్ వ్యతిరేక వైఖరిని,మనుధర్మ విధానాన్ని తెలియజేశాయని,ఆ పార్టీ పూర్వ రూపాలైన జన సంఘ్,ఆరెసెస్ రాజ్యాంగాన్ని ఆమోదించే సమయంలో కూడా అంబేద్కర్ ని వ్యతిరేకించాయని గుర్తు చేశారు. డాక్టర్ బాబ సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే లేకుంటే వారికి కేంద్ర మంత్రి పదవులు ఎక్కడివని, తక్షణమే తన వ్యాఖ్యలను పార్లమెంట్ సాక్షిగా ఉపసంహరించుకొని,దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సిందిగా డిమాండ్ చేశారు.కేవలం రాజకీయాల కోసం మాత్రమే అంబేద్కర్ పేరుని వాడుకునే పార్టీలు,అంబేద్కర్ లేకపోతే మీకు మనుగడ ఎక్కడ అని ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు.

## ఆర్పిఎల్ టోర్నమెంట్ ఆటగాళ్ల కోసం వేలం పాట..



**రామయ్యపేట,డిసెంబర్21(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో వినాయక ఫంక్షన్ హాల్ లో రామాయంపేట ఆర్పిఎల్ మూడవ సీజన్ ఆటగాళ్ల కోసం ఆర్పిఎల్ ఆధ్వర్యంలో ఫ్రాంచెస్ ల ద్వారా వేలం పాట నిర్వహించారు.మూడో సీజన్ కోసం మొత్తం150 మంది ఆటగాళ్లు ఉండగా అందులో 8 టీమ్ ల నుండి 120 మంది ఆటగాళ్ల చొప్పున ఈ వేలం పాటలో ఆటగాళ్లను కొనుగోలు చేశారు.ఈ ఆర్పిఎల్ క్రికెట్ ఆటగాళ్ల కోసం ఫ్రాంచెస్ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.త్వరలో జరిగే ఆర్పిఎల్ టోర్నమెంట్ కు బాలు అనే పేరును నామకరణం చేసి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఈ అర్పిఎల్ క్రీడలు 12 జట్లతో జనవరిలో ఐపీఎల్ తరహాలో ఆర్పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు ప్రారంభమవుతాయని ఆర్పిఎల్ నిర్వాహకులు తెలిపారు.

## నిజాంపేటలో దుప్పటిలా మంచు తీవ్రత




**నిజాంపేట,డిసెంబర్21(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా శనివారం ఉదయం 9 కావస్తున్న మంచు దుప్పటిలా కురుస్తుంది.ఈ మంచు తీవ్రతకు రామాయంపేట నుండి సిద్దిపేటకు వెళ్లే ప్రధాన రహదారి వెంబడి వెళుతున్న వాహనదారులు లైట్లు డిప్పర్ లు వేసుకుని ముందుకెళ్లారు.ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షం ప్రభావంతోనే మంచు తీవ్రత ఎక్కువైందని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు.ఈ చల్లటి మంచు ప్రభావం మంచిది కాదని బయటకు వెళ్లే సమయంలో స్వేటర్లు ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు.

## తప్పు చేసినవారికి శిక్ష తప్పదు..

**అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం..**

**టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచంద్రముగౌడ్**



**రామాయంపేట,డిసెంబర్ 21(సూర్యరేఖ)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంట్ లో అసభ్యకరంగా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన తన స్వగృహంలో మాట్లాడుతూ. రాష్ట్రంలో గత ప్రభుత్వం హయాంలో చాలా తప్పులు జరిగాయని,ఇందుకు బాధ్యులైన ప్రతి ఒక్కరికి శిక్ష తప్పదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్బిఐ అనుమతి లేకుండా విదేశాలకు డబ్బులు పంపించడం జరిగిందని ఆయన ఆరోపించారు.ఈ విషయంలో తప్పు చేసిన వారికి శిక్ష తప్పదనీ ఆయన అన్నారు.అలాగే చాలా వరకు ప్రభుత్వ,దేవాలయాల భూముల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు.ధరణి పోర్టల్ ద్వారా అనేక భూదందాలు సమస్యలు పెరిగాయని వాటి పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు.ఈ పోర్టల్ ద్వారా రైతులకు భూమి ఉన్న ఏ ఒక్కరికి కూడా అన్యాయం జరగకుండా రక్షణ ఉంటుందన్నారు.బీఆర్ఎస్ నాయకులు చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి చాలా కష్టంగా మారిందని అన్నారు.లక్షల కోట్ల అప్పు తప్ప ప్రతి ప్రభుత్వం ఏమి కూడా ఒరగబెట్టింది లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె రాం చంద్రం గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాకి స్వామి,నెహ్రూ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన..



**కామారెడ్డి,డిసెంబర్21 (సూర్యరేఖ)** ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదివారం పర్యటన వివరాలు ఓ ప్రకటనలో వెల్లడించారు. ఆకిటి గంగారెడ్డి కుమార్తె ఎంగేజ్మెంట్, మెదక్ తానాజీ పాటిల్ కుమార్తె వివాహం హైదరాబాద్ కార్మాంగట్ లో రమావత్ నిలయ నాయక్ కుమార్తె వివాహం,మెల్లకుంట తండా నాగిరెడ్డిపేట మండలం ఏఎంసి డైరెక్టర్ రవీందర్ రెడ్డి కుమార్తె ఎంగేజ్మెంట్, ఆత్మకూరు గ్రామం నాగిరెడ్డిపేట మండలం మండలం మాజీ ఎంపీటీసీ మున్యా నాయక్ కుమార్తె వివాహం,ఎక్కపల్లి తండా లింగంపేట మండలం యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ పిల్లల పుట్టి వెంట్రుకల కార్యక్రమం, నల్లమడుగు లింగంపేట మండలం మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యుల వివాహ రిసెప్షన్, లక్ష్మీదేవి గార్డెన్ కామారెడ్డిలలో కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మదన్మోహన్ పాల్గొననున్నారు.

# శాస్త్రవేత్తలు కనుగొన్న పరికరాల ఫార్ములాల నమూనాలు





**బచ్ పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో ఘనంగా గ్లోబల్ ఫ్యు షన్ ప్రదర్శన..**

**తుర్కయంజాల్,డిసెంబర్ 21(సూర్యరేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ లో వెంకటేశ్వరకాలనీ బచ్ పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్లో శనివారం గ్లోబల్ ఫ్యుషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రపంచంలోని వివిధ దేశాల శాస్త్రవేత్తలు కనుగొన్న పరికరాల,ఫార్ములాల నమూనాలను,ప్రాచీన కట్టడాల నమూనాలను కళ్ళకు కట్టినట్లుగా తయారు చేసి ప్రదర్శించారు. అదేవిధంగా వివిధ దేశాల సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు,ఆహారపు టలవాట్లను వారి జాతీయ క్రీడల గురించి చక్కగా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నోముల కృష్ణ గౌడ్ విద్యార్థులు ప్రదర్శించిన విజ్ఞాన ప్రదర్శనను చూసి ప్రపంచాన్ని అరచేతిలో చూపించారని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు



రాలు అరుణ, ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రు లు, తదితరులు పాల్గొన్నారు.

# అది కల్తీ కళ్ళని తెలుసు..







**కల్తీ కల్లు ఆరోగ్యానికి చిల్లు...**

**జిల్లాలో జోరుగా కల్తీ దందా..**

**కామారెడ్డి,డిసెంబర్21(సూర్యరేఖ)** అది కల్తీ కళ్ళు అని తెలుసు..తాగిన వారి ప్రాణాలు అరిస్తుందని తెలుసు..హానికర రసాయనలతో తయారీ జోరుగా కల్తీకల్లు విక్రయాలు జరుగుతున్నాయి.కల్తీ కళ్ళు అలవాటు పడి ప్రజలు ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారు. కాలకూట విషయాన్ని పేదల శరీరాల్లోకి నింపి కొందరు డబ్బులు దండుకుంటున్నారు. చాలామంది మత్తు పదార్థాలు కల్పిన కళ్ళు తాగుతూ అనారోగ్యం బారిన పడుతున్నారు. మరికొందరు మానసిక స్థితి కోల్పోతున్నారు.డైజోఫామ్ క్లోరో ట్రైప్ డెడిట్ కారణంగా నాడీ వ్యవస్థ దెబ్బతింటుందని, ఆలోచనశక్తి తగ్గి మతిమరుపు వస్తుందని, కాలేయంపై ప్రభావం చూపుతుందని,విచక్షణ కోల్పోతారని డాక్టర్లు చెబుతున్నారు.ప్రభుత్వం కల్తీకల్లును నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. 10 లీటర్ల స్వచ్ఛమైన కళ్ళుకు 150 లీటర్ల నీళ్ళ,రసాయన కెమికల్స్ కలిపి కల్తీ చేసి కల్లును అమ్ముతున్నారు. కామారెడ్డి జిల్లాలో పలు గ్రామాలలో మోతాదుకు మించి మందు కలిపి అమ్ముతున్నారు. కామారెడ్డి రూరల్ గ్రామాలలో విచ్చలవిడిగా కల్తీ కళ్ళు అమ్ముతున్నారు. కల్తీ కళ్ళు విక్రయిస్తూ అమాయకుల ప్రాణాలతో చెలగోటలాడుతున్నారు. కొంత మంది వ్యాపారాలు కార్మికులు కూలీల కడుపులు కొడుతూ అడ్డంగా సంపాదిస్తున్నారు. వింత మత్తుకు అలవాటు చేసి వారి కుటుంబాలను వీధిన పడేస్తున్నారు.ఒళ్ళు గుల్ల చేసి ఆసుపత్రుల చుట్టూ తిప్పుతున్నారు. ప్రజా ప్రతినిధులు పట్టించుకోరు.ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కల్తీ కళ్ళు తాగి పిచ్చిపిచ్చి పట్టినట్టుగా ప్రవర్తిస్తూ దాదాపు అనేకమంది ఆసుపత్రుల పాలవుతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు,సంబంధించిన అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు.

# కబ్జా చెర నుంచి రోడ్డును కాపాడిన స్థానికులు

**మాజీ వార్డ్ మెంబర్ సాంబ ఆంజనేయులు రోడ్డు కబ్జా చేసి నిర్మించిన ప్రహరీ గోడను తొలగించిన రెవిన్యూ అధికారులు..**

**స్థలాన్ని కాపాడటంలో చొరవ చూపిన మాదూరి ప్రభాకర్ రెడ్డి,సురేష్,జీవన్ దాస్‌లు**

**అభినందించిన స్థానికులు..**

**రాజేంద్రనగర్,డిసెంబర్21** ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు..గద్దల్లా వాలిపోతున్నారు అక్రమార్కులు.కోట్ల రూపాయల విలువైన భూమి అన్యాక్రాంతమవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతున్న విషయాన్ని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.దీంతో ఇక్కడ అక్రమార్కులు గప్‌చుప్‌గా ప్రభుత్వ భూమిని కొట్టేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు..రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి వీకర్ సెక్షన్ సర్వేనెంబర్ 23లో అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను రాజేంద్రనగర్ మండల అధికారులు శనివారం కూల్చివేశారు.శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో మాజీ వార్డ్ మెంబర్ సాంబ ఆంజనేయులు రోడ్డును కబ్జా చేసి ప్రహరీ గోడను నిర్మించాడు.కబ్జా విషయమై శివరాంపల్లికి చెందిన మాదూరి ప్రభాకర్ రెడ్డి,నాగని సురేష్,పోయిలా జీవన్ దాస్ లు జిల్లా కలెక్టర్,హైడ్రా కమిషనర్ కు,రాజేంద్రనగర్ ఆర్డీవోకు, రాజేంద్రనగర్ తహశీల్దార్ లకు పలుమార్లు ఫిర్యాదులు చేశారు.పై అధికారుల సూచన మేరకు ఈ నెల 17వ తేదీన రాజేంద్రనగర్ మండలం ఆర్ఐ సునీత రెడ్డి,సర్వేయర్ శ్రీనివాస్ లు స్థలాన్ని సర్వే చేశారు.రోడ్డు స్థలం ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించారని అధికారులు గుర్తించారు.దీంతో శనివారం రాజేంద్రనగర్ ఆర్ఐ సునీత రెడ్డి ఆధ్వర్యంలో



ప్రహరీ గోడను కూల్చివేశారు.దీంతో దాదాపు 200 గజాల ప్రభుత్వ స్థలం కబ్జా నుంచి అధికారులు కాపాడారు. రోడ్డును కబ్జా నుంచి కాపాడిన ప్రభాకర్ రెడ్డి,సురేష్,జీవన్ దాసులను స్థానికులు అభినందించారు.

## దేవునిపల్లిలో ప్రారంభమైన మల్లన్న ఉత్సవాలు.



**కామారెడ్డి,డిసెంబర్ 21(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం ఘనంగా మల్లన్న ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.మల్లన్న మేడాలమ్మ గొల్ల కేతమ్మలకు మహిళ బోనం కోసం దేవునిపల్లిలోని పెద్దల ఇంటికి వెళ్లి తీసుకువచ్చి మైలపోలు కార్యక్రమం చేపట్టారు.అంగరంగ వైభవంగా బైండ్ల వారి చేత డోలు వాయిస్తూ పురోహితుల సమక్షంలో ఉత్సవాలు ప్రారంభించినట్లు వీడిసి అధ్యక్షులు గుడెల్లి రమణ తెలిపారు.మల్లన్న ఉత్సవాలకు కామారెడ్డి భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి,కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొంటారని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. దేవునిపల్లి గ్రామ ప్రజలు మల్లన్న ఉత్సవాలలో పాల్గొని మల్లన్న ఆశీస్సులు తీసుకోవాలని వారు తెలిపారు.

## హొటల్ పై ఎక్సైజ్ పోలీసుల దాడి.



**కామారెడ్డి,డిసెంబర్21(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో అనుమతులు లేకుండా మద్యం సెట్టింగ్ నిర్వహిస్తున్న హొటల్ పై కామారెడ్డి ఎక్సైజ్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి కేసు నమోదు చేశారు.పట్టణంలోని విజయదుర్గ భవాని హొటల్లో మద్యం సిట్టింగ్ నిర్వహిస్తున్నారని పక్కా సమాచారం మేరకు దాడి చేసి మద్యం బాటిళు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై విక్రం గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా ఎక్కడైనా ఈవెంట్స్ నిర్వహించినప్పుడు ఎక్సైజ్ శాఖ అనుమతి తీసుకోవాలని అన్నారు.ఈవెంట్లలో హొటలలో అనుమతి లేకుండా మద్యం సేవిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై విక్రం గౌడ్ హెచ్చరించారు.గత పది రోజుల నుండి ఎక్సైజ్ అధికారులు పలు గ్రామాలలో బెల్టు షాపులపై దాడులు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నారు.దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా కిరాణా షాపులు,టిఫిన్ సెంటర్లో మద్యం అమ్మకాలు జరిపిన,సిట్టింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## పెన్ను పేపర్ పట్టాల్సిన విద్యార్థులతో..పెయింటింగ్ వేయిస్తున్న ఉపాధ్యాయులు..






**కొల్చారం,డిసెంబర్ 21(సూర్యరేఖ)** పెన్ను పేపర్ పట్టాల్సిన విద్యార్థులతో..విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పవలసిన ఉపాధ్యాయులు విద్యార్థులచే గోడలకు రంగులు వేయిస్తున్నారు.ఇది తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సంఘటన శనివారం మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాలలో విద్య నాభ్యసిస్తున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు గోడలకు రంగులు వేయిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖాముఖి సమావేశం సందర్భంగా రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలలో పరిశుభ్రత తోపాటు గవర్నర్ పర్యటన ఏర్పాట్లలో జిల్లా స్థాయి అధికారులు నిమగ్నమయ్యారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లను పరిశీలిస్తున్నప్పటికీ శనివారం గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులచే పాఠశాల మెయిన్ గేట్ ప్రహరి గోడకు రంగులు వేయించారు. గవర్నర్ పర్యటన ఏమో కానీ విద్య నేర్చుకోవాల్సిన విద్యార్థినిలు గోడలకు రంగులు దుస్థితి నెలకొంది. విద్యార్థులతో రంగులు వేయిస్తున్న విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై అగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రతి ఒక్కరూ స్వచ్ఛత శ్రమధాన్‌లో భాగస్వాములు కావాలి





**స్వచ్ఛత సామాజిక బాధ్యత..**
**శ్రమధాన్ కార్యక్రమంలో బీజేఎంసీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్**

**గండిపేట్,డిసెంబర్21** ప్రతి ఒక్కరూ స్వచ్ఛత శ్రమధాన్ కార్యక్రమానికి చొరవ చూపాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ఏడవ వార్డు కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. ఐసీఏఆర్-ఎన్ఏఏఆర్ఎం రాజేంద్రనగర్‌లో డాక్టర్ లక్ష్మణ్ ఆహిరే,డాక్టర్ వెంకట కుమార్ ల మార్గదర్శకత్వంలో స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత శ్రమదాన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ హాజరై మాట్లాడుతూ...శ్రమదాన్ కార్యక్రమంలో కాలనీ సభ్యులు భాగస్వాములు కావాలన్నారు. ప్రతి వారం కనీసం 2 గంటల పాటు సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు.మన పరిసరాల పరిశుభ్రత కూడా ఓ సామాజిక బాధ్యత అనే భావనను కలిగి ఉండాలన్నారు.అనంతరం సమాజాన్ని చైతన్యపరచడానికి, శుభ్రత ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ఉమామహేశ్వర్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మేరు కులస్థుల సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తాలి





**కాంగ్రెస్ ప్రభుత్వం మేరు కులస్తులను విస్మరించింది..**
**మంత్రి కేటీఆర్‌ను కలిసి కోరిన ఎంకేవీఎస్ఎస్ సంఘం నాయకులు**

**రాజేంద్రనగర్,డిసెంబర్21** కాంగ్రెస్ ప్రభుత్వం ఆన్ స్కిల్ టైలర్లకు,మహిళా గ్రూపులకు ఉపాధి కల్పించేందుకు చొరవ చూపుతూ మేరు కులస్థుల పొట్టకొడుతున్నారని,ఈ అంశంపై అసెంబ్లీలో మాట్లాడాలని మేర కులవృత్తి సంక్షేమ అధ్యక్షులు వాడపల్లి మాధవ్ మాజీ మంత్రి కేటీఆర్‌ను కోరారు.ఈ మేరకు ఎంకేవీఎస్ఎస్ ల ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పనులను మేరు కులస్థులకు ఇచ్చేవారని గుర్తు చేశారు.కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మేరు కులస్తులను పక్కన పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ కులవృత్తి తమకే కావాలని,ఈ మేరకు అసెంబ్లీలో మాట్లాడాలని మాజీ మంత్రి కేటీఆర్‌ను కోరామన్నారు.అసెంబ్లీలో బిల్ పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదికను పంపాలని,250 యూనిట్ల ఉచిత విద్యుత్ మేరు టైలర్స్ కు వర్తింపజేయాలని,మేరు టైలర్స్ పింఛన్ ఇప్పించాలని,మేరు కుల సమస్యలమీద అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని వినతిపత్రం అందజేసినట్లు వివరించారు.ఈ మేరకు కేటీఆర్ తప్పకుండా మాట్లాడతాన ని హామీ ఇచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ,రాష్ట్ర కమిటీ సభ్యులు దీకొండ కవిత, కర్నే శ్రీనివాస్,కొత్తపల్లి వినోద్ కుమార్,ఓదల రమేష్, పాడిశెట్టి రమేష్,సోమ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు కళాకారులకు మద్దతు తెలిపిన టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య





**తుర్కయంజాల్ డిసెంబర్ 21(సూర్యరేఖ)** మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తాలో శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసి తెలంగాణ టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య,టీపీసీసీ కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్, అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి ఉద్యమ కారులకు కళాకారులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త కూర్మ సత్తయ్య మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల సానుకూలంగా స్పందిస్తున్నారని ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిజమైన ఉద్యమ కారులకు కళాకారులకు 250 గజాల స్థలము తప్పనిసరిగా ఇప్పిస్తామని తెలిపారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఉద్యమకారుల అధ్యక్షుడు నక్క జంగయ్య గౌడ్,ఉద్యమ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ్ విద్యాలయ బుద్వేల్ లో అత్యపత్య సెలెక్షన్స్ ట్రాయల్స్..

**అండర్ 17 ఎంపికకు దరఖాస్తు చేసుకున్న వారు హాజరు కావాలని సూచించిన ఎం.ప్రభాకర్**

**రాజేంద్రనగర్,డిసెంబర్21** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంలో సహాయపడుతాయని రంగారెడ్డి జిల్లా అత్యాపత్యా ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని చేపట్టిన చీఫ్ మినిస్టర్స్ కప్ - 2024 క్రీడల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు అత్యపత్య క్రీడను సెలెక్షన్స్ ట్రాయల్స్ గా నిర్వహించి,రంగారెడ్డి జిల్లా స్థాయి అండర్ 17 బాల,బాలికల జట్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఈ ఎంపిక క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు 2008 జనవరి 1 తరువాత జన్మించిన వారు అర్హులన్నారు.ఈ ఎంపిక క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా సీఎం కప్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఫామ్,ఆధార్ కార్డు,బోనఫైడ్ లేదా పదవ తరగతి సర్టిఫికేట్ లేదా బర్త్ సర్టిఫికేట్లను తప్పనిసరిగా తమ వెంట తీసుకొని మధ్యాహ్నం 2గంటలలోపు ఆదర్శ విద్యాలయ బుద్వేల్ పాఠశాల మైదానంలో రిపోర్ట్ చేయాలని సూచించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు.



## ఆర్ఎంసీ ప్లాంట్ సమస్యకు పరిష్కారం చూపాలి..

**ఏళ్ల తరబడి ఇదే సమస్యతో అనేక ఇబ్బందులు..**
**చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతి..**
**స్పందించి పొల్యూషన్ బోర్డు,రెవెన్యూ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**
**పరిష్కరించకపోతే తానే పోరాటం చేస్తానని ఎమ్మెల్యే వ్యాఖ్య..**



**గండిపేట్,డిసెంబర్21** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైహోమ్ అవతార్, హాల్ మార్క్ విసినియా ప్రజలు ఆర్ఎంసీతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని బాధితులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ను కోరారు.ఈ మేరకు ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... స్థానికంగా ఆర్ఎంసీ ప్లాంట్ ను ఏర్పాటు చేయడంతో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు.దీనికి తోడు ప్లాంట్ నిర్వాహకులు అడ్డగోలుగా వాహనాలను నడుపటం వల్ల రోడ్లు పాడు కావడమే కాకుండా ప్రజలు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ఆర్ఎంసీ ప్లాంట్ సమస్యకు పరిష్కారం చూపుతానని వివరించారు.ఈ మేరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు,రెవెన్యూ విభాగం అధికారులతో చర్చించి సోమవారం వరకు సమస్యను పరిష్కరించాలన్నారు. అవసరమైతే తానే స్వయంగా స్థానికులతో కలిసి పోరాటం చేస్తానన్నారు.సాద్యమైనంత త్వరగా సమస్యకు పరిష్కారం కావాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లేష్,రామకృష్ణారెడ్డి,శ్రవణ్, శ్రీరాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి..

**ఎన్నికల ముందు రాత పరీక్షకు లేకుండానే రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చిన కాంగ్రెస్..**
**మాట తప్పడం ఏంటని ప్రశ్నించిన జీఎం కురుమయ్య,జాజాల రుద్రకుమార్‌లు**



**రాజేంద్రనగర్,డిసెంబర్21** ఏఎన్ఎంల సమస్యను తెలంగాణ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జీఎం కురుమయ్య, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్ లు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఎన్ఎంలు చేపట్టిన 48 గంటల ధర్నాలో సీఐటీయూ నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు.అందులో భాగంగా శివరాంపల్లి 294 పిల్లర్ నుంచి రాస్తారోకో నిర్వహించి ధర్నా చేపట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏఎన్ఎంల సమస్యను పట్టించుకున్న పాపన పోలేదన్నారు.అనేకమార్లో ధర్నాలు,పోరాటాలు చేసినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని, కానీ ప్రతిపక్ష హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏఎన్ఎంలకు అండగా నిలిచిందని గుర్తు చేశారు.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీయే అదికారంలో ఉన్నప్పటికీ వారి సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మేనిఫెస్టోలో ఏఎన్ఎంలకు ఎలాంటి రాతపరీక్ష లేకుండా రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చారన్నారు. కానీ ఇప్పుడు రాత పరీక్ష రాయాలని మళ్ళీ మాట మార్చడం బాధకరమన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు.వెంటనే పరిష్కరించని ఎడల రాబోయే రోజుల్లో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం,రాజేంద్రనగర్ మండల కార్యదర్శి డి. వెంకటయ్య,కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియా కోశాధికారి భాస్కర్,కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ గుట్టు చప్పుడు గంజాయి విక్రయాలు..

**చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ను కోరిన జిఎం కురుమయ్య,జాజాల రుద్రకుమార్ లు**



**రాజేంద్రనగర్,డిసెంబర్21** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని విక్రయిస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జిఎం కురుమయ్య,సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్ లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌ను కోరారు.ఈ మేరకు ఇన్‌స్పెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం కురుమయ్య మాట్లాడుతూ. రాజేంద్రనగర్ సర్కిల్లోని అనేక బడుగు బలహీన వర్గాలు నివసించే బాబుల్ రెడ్డి నగర్, పద్మశాలిపురం,కాటేదాన్ ఇండస్ట్రియల్,బుద్వేల్ రైల్వే స్టేషన్,వెంకటేశ్వర కాలనీ, నేతాజీనగర్,శ్రీరాంనగర్ కాలనీ బస్తీలలో గంజాయిని విచ్చలవిడిగా అమ్మడం జరుగుతోందన్నారు.ప్రశ్నించిన వారిపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు.ఇటీవల కాలంలో ఎర్రబోడలో ఒక కారు యజమాని ప్రశ్నించినందుకు కారుపై దాడి చేశారని వివరించారు.అలాగే ఒక హెయిర్ కటింగ్ షాపులో వారు ప్రశ్నిస్తే వారిపై దాడి చేయడం జరిగిందన్నారు.అతి చిన్న వయసులో మత్తుకు బానిసలై చెడిపోతున్నారన్నారు.కావున గంజాయి విక్రయిస్తున్న వారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని కోరామన్నారు.ఈ మేరకు సీఐ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండలం భావన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బచ్చులకూర స్వామి,వెంకటయ్య,సిఐటియు నాయకులు మన్యం,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఈ అందాల భామ టాలీవుడ్‌కు దూరం అవుతుందా?



చాలా మంది హీరోయిన్ తెలుగులో సినిమాలు చేసి ఆపై తమిళ్, హిందీ భాషల్లోనూ అవకాశాలు అందుకొని స్టార్స్ గా మారారు. కాగా కొంతమంది బాలీవుడ్ కు చెక్కేశాక తెలుగులో పూర్తిగా సినిమాలు తగ్గించారు. రీసెంట్ డేస్ లో రకుల్, తమన్నా కూడా బాలీవుడ్ పై ఎక్కువగా దృష్టి పెడుతూ టాలీవుడ్ లో జోరు తగ్గించారు. అంతకు ముందుకు కూడా చాలా మంది అందాల భామలు టాలీవుడ్ వదిలి బాలీవుడ్ కు వెళ్లిపోయారు. ఇప్పుడు ఆ లిస్ట్ లోకి మరో ముద్దుగుమ్మ చేరుతుందని వార్తలు వినిపిస్తున్నాయి. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించింది ఆ అమ్మడు. యంగ్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. కానీ ఇప్పుడు అంతగా అవకాశాలు అందుకోలేకపోతుంది. దాంతో బాలీవుడ్ కు చెక్కేయాలని డిసైడ్ అయ్యింది. ఇంతకూ ఆమె ఎవరంటే..

హీరోయిన్ గా సక్సెస్ కావడం అంత ఈజీ కాదు. ఎంతో మంది కుర్ర హీరోయిన్స్ ఇప్పటికీ స్టార్ డమ్ కోసం ఎదురుచూస్తున్నారు. అవకాశాలు వస్తున్న అదృష్టం కలిసి రాని భామల్లో రాశి ఖన్నా ఒకరు. ముందుగా ఈ చిన్నది బాలీవుడ్ లో సినిమాలు చేసింది. ఆతర్వాత ఊహలు గుసగుసలాడే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది ఈ వయ్యారి భామ. మొదటి సినిమా మంచి విజయాన్ని అందుకుంది. అలాగే అందం, నటన పరంగాను రాశీ ఖన్నాకు మంచి మార్కులు పడ్డాయి. ఇక రాశీ ఖన్నా తెలుగులో వరుసగా సినిమాలు చేసింది. యంగ్ హీరోలకు జోడీగా నటిస్తూ దూసుకుపోయింది ఈ అమ్మడు. అలాగే తమిళ్ లోనూ ఛాన్స్ లు అందుకుంది. తెలుగులో స్టార్ హీరో ఎన్టీఆర్ నటించిన జై లవ కుశ సినిమాలోనూ నటించింది. కానీ ఈ అమ్మడు అంతగా అవకాశాలు రావడం లేదు. దాంతో ఇటీవలే బాలీవుడ్ లో ఓ వెబ్ సిరీస్ చేసింది. దాంతో ఇప్పుడు బాలీవుడ్ పైనే ఈ చిన్నది ఫఫోకస్ పెడుతుంది. దాంతో రాశీ ఖన్నా టాలీవుడ్ కు దూరం అవుతుంది అని అంటున్నారు కొందరు అభిమానులు. ఇక ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ ఫోటో షూట్స్ చేస్తున్నారు. ఇదంతా బాలీవుడ్ లో అవకాశాల కోసమే అని అంటున్నారు. మరి నిజంగానే ఈ అమ్మడు టాలీవుడ్ కు దూరం అవుతుందా లేదా అనేది చూడాలి.






# మోస్ట్ పాపులర్ ఇండియన్ సెలబ్రిటీలుగా ప్రభాస్, సమంత

ఆర్మాక్స్ అత్యంత ప్రేక్షకాదరణ పొందిన నటీనటుల జాబితాను ప్రకటించింది. ఇందులో టాలీవుడ్ నుంచి ప్రభాస్ మోస్ట్ పాపులర్ నటుడిగా నిలవగా.. హీరోయన్లలో సమంత టాప్‌లో నిలిచింది. ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ ప్రతినెల దేశంలోని సెలబ్రిటీల గురించి సర్వే నిర్వహించి.. టాప్ పొజిషన్‌లో ఉన్న సెలబ్రెటీల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే నవంబర్ నెలకు సంబంధించిన మోస్ట్ పాపులర్ మేల్, ఫిమేల్ స్టార్స్ సర్వే జాబితాను ఆర్మాక్స్ వెల్లడించింది. ఈ లిస్ట్‌లో ప్రభాస్ టాప్ ప్లేస్‌లో నిలిచాడు. ప్రభాస్ తర్వాత మోస్ట్ పాపులర్ నటులలో తమిళ నటుడు దళపతి విజయ్, అల్లు అర్జున్, షారుక్ ఖాన్, ఎన్టీఆర్, అజిత్ కుమార్, మహేశ్ బాబు, సూర్య, రామ్ చరణ్, అక్షయ్ కుమార్‌లు ఉన్నారు.

# నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ్ - శంకర్ - దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నేడు అమెరికాలోని టెక్సాస్‌లో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం ఒక ఇండియన్ సినిమాను అందులో ఒక తెలుగు సినిమాను ఇండియాలో కాకుండా వేరే దేశంలో నిర్వహిస్తున్నారు. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా.. ఇప్పటికే నటుడు రామ్ చరణ్‌తో పాటు నిర్మాత దిల్ రాజు, దర్శకుడు శంకర్‌లు డల్లస్‌లో ల్యాండ్ అయ్యారు. రామ్ చరణ్ అమెరికాకు చేరుకోగానే మెగా అభిమానులు నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. అయితే ప్రీ రిలీజ్ వేడుకకు ముందు ప్రెస్ మీట్ నిర్వహించగా.. ఇందులో రామ్ చరణ్ మాట్లాడుతూ.. తన సినిమా సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుందని తెలిపాడు. "నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది. చివరిగా నా బ్రదర్ తారక్‌తో కలిసి ఆర్ఆర్ఆర్ సినిమా చేశాను. ఇప్పుడు వస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ఈ సినిమాతో మిమ్మల్ని అస్సలు నిరాశపరచము. అది మనందరికీ అద్భుతమైన సంక్రాంతి అవుతుందంటూ" రామ్ చరణ్ చెప్పుకోచ్చాడు.



# 'బలగం' తర్వాత నాపై ఒత్తిడి పెరిగింది

చిన్నసినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం 'బలగం' తెలంగాణలోని కుటుంబ మూలాలు, భావోద్వేగాల నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. కమెడియన్ వేణు ఎల్దండి దర్శకత్వం (డెబ్యూ) వహించిన ఈ చిత్రంలో ప్రియదర్శి కావ్య కల్యాణ్ రామ్ హీరోహీరోయిన్లుగా నటించగా.. వేణు ఎల్దండి, మురళీధర్ గౌడ్, జయరామ్, రూప, రచనా రవి కీలక పాత్రల్లో కనిపించారు. అయితే ఈ సినిమా అనంతరం అందరిచూపు దర్శకుడు వేణుపై పడిన విషయం తెలిసిందే. బలగం లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత వేణు ఎలాంటి సినిమా తీయబోతున్నాడు అని సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తుండగా.. తన తర్వాతి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ' అంటూ అందరికి షాక్ ఇచ్చాడు. అయితే 'ఎల్లమ్మ' అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎలా ఉండబోతుంది ఎవరు లీడ్ రోల్ చేయబోతున్నారు అనేది సస్పెన్స్‌గా మారింది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు దర్శకుడు వేణు. మీడియాతో మాట్లాడుతూ.. "బలగం సినిమా హిట్ అయిన తర్వాత నా బాధ్యత మరింత పెరిగింది. అయితే అందరూ అనుకున్నట్లే బలగం తర్వాత వేణు ఏం తీస్తున్నాడు అనే ఒత్తిడి అయితే ఉంది. ఆ ప్రెషర్‌నే బాధ్యతలాగా ఫీల్ అవుతున్నాను. ఈ సినిమా వలన అందరూ ఫస్ట్ నన్ను ప్రేమించారు. ఇప్పుడు గౌరవిస్తున్నారు. దీన్ని మళ్లీ నిలుపుకోవాలని గ్యాప్ తీసుకుంటున్నాను. అందుకే ఎల్లమ్మ కథ లేట్ అవుతుంది. ఈ సినిమాలో కల్చర్ ఉంటది.. ఎమోషన్ ఉంటుంది. ఈ సినిమాపై న్యూ ఇయర్‌లో అప్‌డేట్ ఇస్తాము. దిల్ రాజు గారు ఈ సినిమాను నిర్మించబోతున్నారు" అంటూ వేణు చెప్పుకోచ్చాడు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,